


**ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్ హనుమంతరావు**

ప్రత్యేక చొరవ ప్రత్యేక గ్రీవెన్స్‌లో వెల్లువెత్తిన ప్రజా దరఖాస్తులు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 07, నవంబర్ 2025 | 16 పేజీలు

# బకాయిలు ఇవ్వాలని.. బంద్

- కొనసాగుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల బంద్
- కోట్లలో బకాయిలు
- నాలుగేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని వైనం




ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపు సమస్య తీరడం లేదు. దశల వారీగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వము పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ప్రైవేటు కళాశాలల యాజమా న్యాలు ఆరోపిస్తున్నాయి. నాలుగు సంవ త్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిం చడం లేదు. ఒకవైపు కళాశాల ల యాజమా న్యాలు మరోవైపు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చదువు పూర్తి చేసుకుని కళాశాలల నుండి బయటకు వెళ్లిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తేనే ఇస్తామని పట్టు పట్టడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరం గా తయారైంది. ఉద్యోగాలు సైతం కోల్పోవా ల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యం గా ప్రైవేటు ఉద్యోగాలు కూడా పొందలేని పరిస్థితి ఏర్పడింది.

2 లో..



# నారసింహా.. ఇదే ఖర్మ..!

## గాడి తప్పిన ఆలయ పాలన

- ఆలయ ప్రతిష్ట పై "అవినీతి" మచ్చ
- భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఆలయ అధికారుల వ్యవహారం
- ఏండ్ల తరబడి ఇక్కడే తిష్టవ్వ చేసినా తప్పించుకు తిరుగుతున్న కొంతమంది అధికారులు ,సిబ్బంది
- 15 ఏళ్లు గా భర్తీ లేని పాలక మండలి
- తిరుమల తరహాలోకమిటీ ఏర్పాటు ఊసెత్తని సర్కారు
- సమీక్ష లకే పరిమితం...
- నెరవేరని సీఎం అభయం

2 లో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :
ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకుంటున్న పంచ నారసింహా స్వామి కొలువైన యాదాద్రి దివ్య క్షేత్రం అప్రతిష్టను మూటగట్టుకుంటోంది. ఆలయంలో వెలుగు చూసిన ఇటీవలి పరిణామాలు దేవస్థానం పవిత్రత భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయి. 15 ఏండ్లుగా ఇక్కడ పాలకవర్గం లేకపోవడం... దీర్ఘకాలంగా ఇక్కడే తిష్ట వేసిన అధికారులు... సిబ్బంది మూలంగా విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఆలయంలో



# విషపూరిత గడ్డితిని.. 150 గొర్రెలు మృతి

రూ 20 లక్షల మేర నష్టం : రోధిస్తున్న గొర్రెల యజమానులు

మిర్యాలగూడ, నవంబర్ 6, ప్రభాతవార్త : ఒకరి స్వార్థమో లేక నిర్లక్ష్యమో... 150 మూగ జీవాల ప్రాణాలు బలిగొన్నాయి. మేత మేస్తున్న మూగ జీవాలు ఒక్కొటిగా ఎక్కడికి అక్కడ ప్రాణాలు వదలడంతో ఆ గొర్రెల మంద యజమానులు ఒక్కసారిగా హతాషు లయ్యారు. సుమారు 150 గొర్రెలు ఆపస్మారక స్థితిలోకి వెళ్ళి మృతి చెందగా రూ.20 లక్షలకు పైగా ఆర్థిక నష్టం జరిగిందని బాధితులు లబోదిబోమంటున్నారు.

2వ పేజీలో..




2వ పేజీలో..

# మంచి ఆలోచనలకు పునాది వేయాలి

## ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల గ్రామ శివారులో గల తెలంగాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల లో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత లక్ష్యాలు, విజయాలు సాధించడం, సైబర్ మోసాలు, మహిళల

## బకాయిలు ఇవ్వాలని బంద్

(మొదటి పేజీ తరువాయి..)

కొంతకాలంగా ఆందోళనలు యాజమాన్యాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వము చర్చల తోటే సమస్యకు పరిష్కారం చూపుతుంది తప్ప బకాయి పడ్డ నిధులు మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో సమస్య తిరిగి మొదటికి వస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బంద్ రోజురోజుకు తీవ్రమవుతుంది. ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ, తదితర వృత్తి విద్యా కళాశాలలు పాల్గొంటున్నాయి. దీంతో అన్ని కోర్సుల విద్యార్థుల చదువులకు అంతరాయం కలుగుతుంది. చదువులో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో ఫార్మసీ కళాశాలల్లో జరగాల్సిన ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రస్తుతం డిగ్రీ 50, పీజీ 20, బీఈడీ 12, ఫార్మసీ 20 మరో 20 వృత్తివిద్య కళాశాలలు ఉన్నాయి. సుమారు 300 కోట్ల రూపాయల వరకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నట్లు తెలుస్తుంది. మూతపడిన కళాశాలలకు కూడా బకాయిలు చెల్లించాల్సి ఉంది. 2021 నుంచి ఈ బకాయిలు ఉన్నాయి. ఒకవైపు తరగతులు జరగక మరోవైపు పరీక్షలు వాయిదా పడుతుండడంతో విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుంది. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు ఫీజు చెల్లించి సర్టిఫికెట్లను తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో తమకు ప్రయోజనం కలగడం లేదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,000 మంది వరకు అధ్యాపకులు పనిచేస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా బకాయిలు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులకు సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదు. నెలల తరబడి వేతనాలు పెండింగు లో ఉన్నాయి. కళాశాలల కు విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేకపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంతకుముందు 100 కు పైగా కళాశాలలు ఉండగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా 50కు చేరింది. ఇప్పటికి కూడా చెల్లించకపోతే మరిన్ని కాలేజీలు మూతపడే పరిస్థితి నెలకొంటుంది.

ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న ఆందో ళనలు ఎంత మేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాలి. రాష్ట్రంలో సుమారు 1200 కోట్లు రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నట్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు అంటున్నాయి. 300 కోట్లు విడుదల చేస్తామని నేటికి అమలు చేయలేదని అంటున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేసే అవకాశం లేకపోలేదు.

## నారసింహా... ఇదేం ఖర్మ....!

(మొదటి పేజీ తరువాయి..)

వెంటవెంటనే బయట పడుతున్న అవినీతి,ఆరోపణల వ్యవహారాలు దేవస్థానం అభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతున్నాయి. అవి ఎంతలా అంటే ఆలయ సందర్శనకు వచ్చే నారసింహ స్వామి భక్తులు విరాళాలు ఇచ్చేందుకు సంకోచించేలా మారాయి. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రి క్షేత్రానికి ఐ ఏ ఎస్ అధికారి ని ఈవో గా నియమించిన ప్రభుత్వం పాలక మండలి ని వేయకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. భక్తుల నుంచి విమర్శలు వచ్చే నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఆలయ సిబ్బంది పనితీరు ఉందనే ఆరోపణలు ఉన్నాయి..ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకుంటున్న పంచనారసింహ స్వామి కొలువైన యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహ స్వామి దేవస్థానం ప్రస్తుతం అప్రతిష్టను మూటగట్టుకుంటోంది. ఇటీవల వెలుగు చూసిన పరిణామాలు ఈ పవిత్ర స్థల పౌరాణికత, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా మారాయి.

**గాడి తప్పిన ఆలయ పాలన...**

దశాబ్దాల చరిత్ర గల యాదాద్రి దేవస్థానం, రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంది. కానీ, పాలనలో గాడి తప్పింది. భక్తులకు సేవ చేయాల్సిన సిబ్బంది, తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి.

**అవినీతి మచ్చలు...**

ఇటీవల వెలుగులోకి వస్తున్న ఆర్థిక అక్రమాలు ఆలయ ప్రతిష్టను చెడగొడుతున్నాయి. భక్తుల విరాళాల వినియోగంలో పారదర్శకత లేకపోవడం, కాంట్రాక్టుల కేటాయింపుల్లో అవకతవకలు, నిత్యార్చన సరఫరాలో అవినీతి వంటి ఆరోపణలు ఒక్కటే కాదు, అనేకం.

**ఇక్కడే తిష్ట వేసిన అధికారులు...**

పదేళ్లకు పైగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఆలయాన్ని తమ సొంత ఆస్తిలా భావిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తుల ఫిర్యాదులు, ఆందోళనలు పెరిగినా చర్యలేమీ తీసుకోకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.

**15 ఏళ్లుగా భర్తీ కాని ట్రస్ట్...**

తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా యాదాద్రి ఆలయానికి కూడా ఒక పాలక మండలి అవసరం ఉందని పలుమార్లు సూచనలు వచ్చినా, ప్రభుత్వం ఇప్పటివరకు దానిని ఏర్పాటు చేయలేదు. దాంతో అధికారులే పాలకులుగా వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా తీర్మానాలు తీసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

**నెరవేరని సీఎం అభయం..**

ముఖ్యమంత్రి పలుమార్లు యాదాద్రి అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించి, భక్తుల సౌకర్యాలు, పారదర్శకతపై దృష్టి పెట్టాలని ఆదేశించినా ఆ మార్పు కనిపించడం లేదు.

**సమీక్షలతోనే పరిమితమైపోయిన పాలన...**

భక్తుల ఆశలు నెరవేరలేదు. గత సంవత్సరం నవంబర్ 8న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అభివృద్ధిపై జరిపిన సమీక్ష సమావేశంలో త్వరలోనే పాలకమండలి ఏర్పాటు చేయనున్నట్లు, అందుకు అవసరమైన సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలని స్వాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టిన రోజున స్పష్టమైన హామీ ఇచ్చిన నేటికి కార్యరూపం దాల్చలేదు.

**భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి..**

పదిమంది భక్తులు స్వామి దర్శనం కోసం వెళ్ళి తిరిగి మళ్లీ విరాళం ఇవ్వడంలో ఆలోచనలో పడుతున్నారు. దేవుడు ఒక్కటే పవిత్రుడు, కానీ దేవాలయం నిర్వహణ మాత్రం అపవిత్రమై పోతోందని పలువురు భక్తులుమండి పడుతున్నారు. యాదాద్రి, తెలంగాణ ఆధ్యాత్మిక గౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన క్షేత్రం. కానీ, అవినీతి నీడలు దానిపై పడితే ఆ ప్రతిష్ఠే చెరిగిపోతుంది. దేవస్థానం పాలనలో మార్పు కోసం భక్తులు ఎదురు చూస్తున్నారు... నారసింహుడే కాపాడాలి అనుకుంటున్నారు!

## మంచి ఆలోచనలకు పునాది వేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

భద్రత, డ్రగ్స్ నిర్మూల మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంచి ఆలోచనలకు ఆదిలోనే పునాది వేయాలని, వ్యక్తిగత క్రమశిక్షణ, వ్యక్తిగత సాధన ఉండాలి అన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి, నిరంతర సాధన చేయాలని, విజయం సాధించిన వారి వ్యక్తిగత జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని, మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. తల్లిదండ్రులు నాటిన మొక్కలని మొక్కలు ఎదిగి సమాజానికి ఫలాలు ఇచ్చే లాగా ఉండాలని ఆకాంక్షించారు. సమస్యలకు కుంగిపోవద్దని శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగాలని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తప్పులని అధిగమిస్తూ విజయాల వైపు వెళ్లాలి అని మంచి పుస్తకాలను




మంచి స్నేహితులను ఎంచుకోవాలని అన్నారు, మన చుట్టూ చేరే కలుపు మొక్కలను గుర్తించాలని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని సైబర్ మోసాల నివారణలో నేటి పౌరులు రేపటి సైబర్ మోసాల నివారణ వారియర్స్ గా పని చేయాలి అన్నారు. మొబైలు ఇంటర్నెట్ ద్వారా జ్ఞానాన్ని పొందాలేతప్ప సోషల్ మీడియా ప్రభావానికి గురికావద్దని అన్నారు. సైబర్ మోసగాళ్ల ఆన్లైన్ వ్యాపారం పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని ఆన్లైన్ వ్యాపారం పేరు చెప్తే ఎవరు నమ్మి పెద్దమొత్తంలో డబ్బులు పెట్టుబడులు పెట్టవద్దు అని ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. అలాగే ఇంటర్నెట్ కాల్ ద్వారా ఫేస్బుక్ ద్వారా ఇన్స్టాగ్రామ్ ద్వారా లింకులు పంపించి మోసాలకు పాల్పడుతున్నారని వీటి మోసాల గురించి తల్లిదండ్రులకు మీ చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేయాల్సి ఉందని సైబర్ వారియర్స్ గా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధమని డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి ఎస్పి, సిబిఐ, సిఐడి దర్యాప్తు సంస్థల పేర్లు చెబుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మవద్దు అన్నారు. అలాగే డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని యువత వీటి బారిన పడి మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు ఈ డ్రగ్స్ కు దూరంగా ఉండి మంచి అలవాటు మంచి స్నేహితులను కలిగి ఉండాలని సూచించారు.పోలీసు కళాబృందం వారు సామాజిక అంశాల గురించి సామాజిక రుగ్మతల గురించి సామాజిక భద్రత గురించి పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సూర్యాపేట రూరల్ ఎస్సై వెంకట్రాములు, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు కళాబృందం, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## విష పూరిత గడ్డి తిని 150 గొర్రెలు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని అన్నారం, అనంతారం, దోసపాడు గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులు గత కొద్ది రోజులుగా వేములపల్లి మండల కేంద్రంలోని పొలాల్లో గొర్రెలు మేపుతున్నారు. కాగా విష పూరితమైన గడ్డి తిన్న గొర్రెల్లో 80 వరకు బుధవారం రాత్రి మృత్యువాత పడగా.... గురువారం మరో 50 కి పైగా గొర్రెలు మృతి చెందాయి. ఎవరో రైతు తన పొలంలో గడ్డిని నివారించేందుకు చల్లిన విష రసాయ ణాలు గడ్డి కి పేరుకు పోవడం వల్ల వాటిని తిన్న మూగ జీవాలు మృత్యు వాత పడ్డట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సుమారు రూ.20 లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు బాధిత గొర్రెల కాపరులు వాపోయారు. భారీ సంఖ్యలో గొర్రెలు చనిపోవడంతో గొర్రెల కాపరులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం తమని ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పాంపిల్లు సేకరించిన పశు వైద్య శాఖ అధికారులు: వేములపల్లి మండల కేంద్రంలో పెద్ద సంఖ్యలో చనిపోయిన గొర్రెల కళేబరాలను గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ జీవీ రమేష్ సందర్శించి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య బృంద సభ్యులు మృతి చెందిన గొర్రెల నుంచి శాంపిల్లు సేకరించి పరిశోధనల కోసం లాబ్ కి పంపించారు. మృతి కారణాలు విచారం చడంతో పాటు బాధితులకు అవసరమైన సాయం చేసేందుకు చర్యలు తీసకుంటామని సహాయ సంచాలకులు జులకంటి వెంకట్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు అశోక్ కుమార్, చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్, సిబ్బంది కృష్ణ నాయక్, శ్రీకాంత్, నాగేందర్, వేణు, శ్రీలత,రియాజ్, అజార్ నారాయణ,నరసయ్య జయమ్మ, గోపాల మిత్రులు ప్రభాకర్ సందీప్ యాదగిరి వెంకన్న దుర్గమ్మ ఉపేందర్ శోభన్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో ప్రతి గురువారం జరిగే ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈరోజు జిల్లా కలెక్టర్ హనుమంత రావు వద్దకు భారీ సంఖ్యలో ప్రజలు తమ సమస్యలతో వచ్చారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ, కొన్నింటిని తక్షణమే పరిష్కరించేలా సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా భూభారతి వ్యవస్థలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా సమీక్షించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీలో ఏర్పాటు చేయబోయే వైన్స్ షాప్ పై కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేయగా, కలెక్టర్ వెంటనే ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి, అక్కడికి వెళ్లి పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తన భర్త ఆటో డ్రైవర్గా పనిచేస్తున్నాడని, కుమారుడు మతిస్థిమితం లేనివాడని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని వినతి ఇవ్వడంతో, కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్కు ఫోన్ చేసి వీరికి లోన్ సౌకర్యం కల్పించి కిరాణా దుకాణం ఏర్పాటు చేయడంలో సహాయం చేయాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా జిల్లా పరిపాలనపై ప్రజల్లో నమ్మకం పెంచుతున్న కలెక్టర్ హనుమంత రావు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా మరోసారి తన చొరవను ప్రదర్శించారు.

# ఉత్సవాలకు ముస్తాబైన డిండి సాయిబాబా ఆలయం

## రెండు రోజుల పాటు కన్నుల పండుగగా కార్యక్రమాలు







**డిండి, నవంబర్ 6, ప్రభాతవార్త,** డిండి పట్టణములో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో త్రయోదశ వార్షికోత్స వానికి ముస్తా బయింది. పిలిస్తే పలికే దైవంగా భావించే శ్రీ సాయి నాధుని వార్షికోత్స వాలను రెండు రోజులు పాటు ఘనంగా నిర్వ హించేందుకు ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాట్ల ను పూర్తి చేశారు. ఉత్స వాలను కన్నుల పండుగ నిర్వ హించేందుకు సకల ఏర్పాటు చేసినట్లు శ్రీ షిరిడి సాయి సేవా సమితి ట్రస్ట్ మరియు గోశాల కమిటీ అధ్యక్షులు పానుగంటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఆలంపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కాయితి పర్వతరెడ్డి తెలిపారు. ఈ మేరకు వారి వివరాలను వెల్లడిస్తూ ఈనెల 7వ తేదీన శుక్రవారం రోజున ఉదయం ఐదు గంటలకు నగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ఉదయం 5:15 నిమిషాలకు కాకడ హారతి, ఉదయం 7:00 గంటలకు అభిషేకం, 8:00 గంటలకు సంస్థాన్ హారతి, 8:30లకు మంటపారాధన ప్రవేశం, గణపతి పూజ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. అదేవిధంగా 9:00 గంటలకు లక్ష్మిగణపతి హోమము, సకల దేవత ప్రీతి హోమము, అష్టలక్ష్మి హోమము, 11:00 గంతలకు:మ వెంకటేశ్వర భజన బృందం పిరట్వాన్పల్లి వారిచే భజన కార్యక్రమము, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమా లు ఉంటాయన్నారు. సాయంత్రం లక్ష పుష్పార్చన, సహస్ర దీపాలంకరణ సేవ, సంధ్య హారతి, భక్తి పాటలు, భజన కార్యక్రమము, రాత్రి శేజ్ హారతి కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎనిమిదో తేదీ శనివారం రోజున తెల్లవారు జామున స్వామివారి నగర సంకీర్తన, కాకడ హారతి, మహాభిషేకం 108 కలశ ములతో, సంస్థాన్ హారతి, లక్ష్మి గణపతి హోమము, సకల దేవత ప్రీతి హోమము, అష్టలక్ష్మి హోమము జరుగు తుందన్నారు. శిరిడిసాయి కోలాట బృందం పిరట్వాన్పల్లి వారిచే కోలాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రసాద వితరణ సాయంత్రం స్వామివారి పల్లకి సేవ, మేళతాళములతో, మంగళ హారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ పూజారి శ్రావణ్ కుమార్, వారి బృందంచే నిర్వహించబడు తాయని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు యెలకుర్తి వేణుగోపాల్, యెలకుర్తి రమేష్, గడ్డమీది లక్ష్మయ్య, కాసం రామస్వామి, బయ్య మల్లయ్య, బికుమాండ్ల వెంకటేశ్వర్లు, మాదాసు రాములు, పోసుగోటి గోవర్ధన్ రావు,గాదె మనోహర్, జూలూరి వెంకటేశ్వర్లు, యెలకుర్తి జగన్, యెలకుర్తి మల్లేష్, కొత్త విజయకుమార్, శ్రీ బాదమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీ గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

# భోజనం రుచిగా ఉంటోందా.. పాఠశాలలో ఏమైనా సమస్యలున్నాయా..?

## టీఎస్సీపీసీఆర్ సభ్యులు గోగుల సరిత, మర్రిపల్లి చందన



**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టీఎస్సీపీసీఆర్) సభ్యులు గోగుల సరిత, మర్రిపల్లి చందన అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోజనశాల, తరగతి గదులు, క్రీడా మైదానం, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలున్నాయా..? ఎలాంటి భోజనం అందిస్తున్నారు..? రుచిగా ఉంటోందా.. ? అని అడిగి తెలుసుకున్నారు. వారి విద్యా ప్రమాణాలను పరీక్షించారు. పాఠశాల, వంటగది, పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని చెప్పారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు, గర్భవతులు, బాలింతలకు ఇచ్చే ఆరోగ్యలక్ష్మీ భోజనాన్ని పర్యవేక్షించారు. ఆరోగ్యలక్ష్మీ భోజనం సరుకుల నాణ్యత ప్రమాణాలు, పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలను పరిశీలించారు. అంగన్వాడీలో చేరిన పిల్లలకు వారి సామర్థ్యాన్ని బట్టి ఆహారం అందించాలని, ఇందులో ఎలాంటి పరిమితి ఉండొదన్నారు. చిన్నారులకు ఆట, పాటలు, కథలతో కూడిన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ నల్గొండ అధికారి కృష్ణవేణి, సీడీపీవో లావణ్య కుమారి, ఏసీడీపీవో వెంకటమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ప్రతినిధులు గణేష్, రాము, మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్, ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య, అంగన్వాడీ టీచర్లు హంసమ్మ, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు వి. కృష్ణ, బొడిగె శివకుమార్ తదితరులు ఉన్నారు.



# కమలాపురం గ్రామ బీసీ ఐక్యవేధిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.

కోడెల నరేష్.



**మంగపేట నవంబర్6, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ బీసీ ఐక్య వేదిక నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులు గా గంగుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గా ఆకుల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గార బాలకృష్ణ,కోశాధికారి గా మండల రవీందర్, ఉపాధ్యాక్షులు గా కాసర్ల సాంబయ్య ,రాచకొండ శ్రీను కార్యదర్శులు గా ఎనగందుల లక్ష్మణ్ ,యాదండ్ల రాజయ్య,సోషల్ మీడియా ఇంచార్జ్ గాప్రచార కార్యదర్శులు గా కొత్తపల్లి గంగుల్,బత్తుల వెంకన్న గౌరవ అధ్యక్షులు గా చింత పున్నారావు, ఎ బ జు సత్యనారాయణ చారి, కోరుకొప్పుల శంకర్, వడ్లకొండ వీరయ్య, వేమా సురేష్,గౌరవ సలహాదారులు గా బత్తుల శోభన్,తాంబూరి శంకర్,కాసర్ల చంద్రం,తాంబూరి శ్రీను,గుడిసేవ నాగేశ్వరరావు గా ఎంపిక అయ్యారని మండల అధ్యక్షుడు నరేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో వృద్ధుడు, పాడి గేదె మృతి



**రామన్నపేట, నవంబర్ 6 ప్రభాతవార్త :** విద్యుత్ షాక్ తో ఓ వృద్ధుడు, పాడి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పశువుల కాపరి గొర్ల మల్లయ్య (70) రోజు మాదిరిగానే గేదెలను మేపడానికి బుధవారం సాయంత్రం పొలం వైపుకు వెళ్లిన గేదెను తోలుకు రావడానికి వెళ్లడంతో అప్పటికే తెగిపడి ఉన్న విద్యుత్ వైరు బురద పొలంలో పడి ఉందని ,ఆ విషయం గమనించని మల్లయ్య విద్యుత్ షాక్ కు గురై అతడు, ఆయన వెంట ఉన్న గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రాత్రి సమయమైనా మల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సమీప పొలాల వెంట వెతకగా ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం రైతులు తమ తమ పొలాల వద్దకు వెళ్తున్న క్రమంలో మల్లయ్య మృతదేహాన్ని గర్దాసు శ్రీను కు సంబంధించిన వ్యవసాయ భూమిలో చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి.నాగరాజు గురువారం విలేకరులకు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డిని కలిసి విన్నవించిన ములుగు జిల్లా జర్నలిస్టులు........



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :** ములుగు జిల్లా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని ములుగు జిల్లా జర్నలిస్టులు కోరారు.గురువారం హైదరాబాదులో ములుగు జర్నలిస్టులు, ఐ. జే. యూ ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ హమ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, కార్యదర్శి చిదిరాల వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ములుగు జిల్లా జర్నలిస్టుల స్థితిగతులు, పరిస్థితులను ప్రెస్ అకాడమీ చైర్మన్ కు వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలోని పొద్దుటూరులో గల ప్రగతి రిసార్ట్ లో జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జే. యూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని ములుగు జిల్లాలో ఐజేయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వారు ఈ సమావేశంలో వివరించారు. అదేవిధంగా ఐ జే యూ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో చేపట్టిన సభ్యత నమోదు పుస్తకాలను రాష్ట్రస్థాయి బాధ్యులకు ఈ సమావేశంలో అందించడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం ములుగు జిల్లా ఐ జే యూ నాయకులను అభినందించారు. అంతేకాకుండా ములుగు జిల్లా ఐ జే యూ నాయకులు షఫీ,సతీష్,వాసు లు ఇటీవల హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన రాజేష్ యాదవ్ ను సైతం కలిసి శుభాకాంక్షలు తెలియడం తో పాటు శాలువాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా ఐ జే యూ జాతీయ నాయకులు,సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ ని సైతం మర్యాదపూర్వకంగా కలిసారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం సాయంత్రం వరకు కొనసాగించినట్టు జర్నలిస్టులు తెలిపారు

# క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే జోనల్ మీట్ లు

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాత వార్త:*

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు స్థాపించి నాలుగు దశాబ్దాలు గడిచిందని ఎంతోమంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకుంటూ ఒకవైపు విద్యలో మరోవైపు క్రీడారంగంలో రాణిస్తూ విజయాలను సొంతం





చేసుకుంటున్నారని అన్ని సొసైటీల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భూక్య సక్రు నాయక్ అన్నారు. గురువారం నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గురుకులాల్లో చదువుకునే అవకాశం కలగడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వము 1,50,000 రూపాయల వరకు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. అగసారనందిని క్రీడల్లో ఏ స్థాయికి ఎదిగారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ సదరు క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనపరిచేందుకు గాను గురుకుల పాఠశాలల్లో జోనల్ స్థాయి మీట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఛాంపియన్ షిప్ సాధిస్తున్నది సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు అని అన్నారు. క్రీడా స్ఫూర్తి అవసరం అన్నారు. ఆత్మవిశ్వాసము, క్రీడా స్ఫూర్తి క్రీడాకారులను ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తుందన్నారు. విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణతో చదువుకోవాలని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభను చాటుకునేందుకు క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గెలుపు ఓటములను పక్కకు పెట్టి పాల్గొనడం ప్రధానమని భావించాలన్నారు. రాష్ట్రంలో 268 గురుకుల పాఠశాలలో ఉండగా అందులో 28 పాఠశాలల్లో స్పోర్ట్స్ అకాడమీలు ఉన్నాయన్నారు. 30చోట్ల మహిళా డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జోనల్ మీట్ సందర్భంగా 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఎంతో చక్కగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించారన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. మంచి ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. బలమైన లక్ష్యం ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహిస్తూ చదువులో ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు సక్రు నాయక్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గురుకుల విద్యాలయాల సంస్థ ఫౌండర్ ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా, స్పోర్ట్స్ జెండా, సొసైటీ జెండాలను ఆవిష్కరించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని నడిగూడెం, మఠంపల్లి, నకిరేకల్, డిండి, నిడమనూరు, కొండమల్లేపల్లి, జీవి గూడెం, కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సిహెచ్ పద్మ, నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేందర్ రావు, ఎస్సై అజయ్ కుమార్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ నాయక్, ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులు విద్యాసాగర్, అరుణ, సుష్మ, శ్రీరామ్, కృష్ణా నాయక్, వరలక్ష్మి, డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట నష్టపోయిన రైతాంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

*మునగాల, నవంబర్ 6, ప్రభాతవార్త :*



మునగాల మండల పరిధిలోని మొంథా తుఫాన్ కి భారీ వర్షాల తో క్రింద పడిపోయిన వరి పొలాలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంట కింద పడిపోవటం తో రైతాంగం వేలాది రూపాయలు నష్టపోయారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10000 రూపాయలు ప్రకటించిన విషయం తెలిసిందే దీంతో వారికి ఏమాత్రం నష్టపరిహారం సరిపోదు అన్నారు. తీరా పంట చేతికొచ్చి సమయంలో నష్టపోవాల్సి వచ్చిందని వారన్నారు. మండలా ల్లోని వ్యవసాయ అధికారులు పరిశీలించడం లేదని తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని నష్టపోయిన రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 20000 చొప్పున ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మునగాల సిపిఐ కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది విద్యార్థుల ఆధార్ లో సవరణలు.

*. తిరుమలాయపాలెం, నవంబర్ 06(ప్రభాత వార్త)*

ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ లేని విద్యార్థుల కోసం మండల పరిధిలోని బచ్చోడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాలు బి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి డీఈవో డా శ్రీజ లు విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా అపార్ ఐడీలు తయారు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఆధార్ అప్‌డేట్ లేని విద్యార్థుల వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేందుకు, ఉన్నత చదువులకోసం ఈ అప్‌డేట్ చాలా ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



*మునగాల, నవంబర్ 6 , ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులకు శివ భక్తులకు మధ్యాహ్నం ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం నిత్య అన్నదానం ఏర్పాటు చేసినట్లు శ్రీను గురుస్వామి తెలిపారు. దాతల సహకారంతో పూర్తి స్థాయిలో ఆలయంలో పూజకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు , అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

*తుర్కపల్లి, ప్రభాతవా*



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టును ఎన్నుకోవడం జరిగింది.కబడి అండర్ 17 లోపు బాలికల జట్టును ఎంపిక చేశారు.ఈ జట్టులో తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థిని ఆకుల పూజ సిఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.ఎంపికైన విద్యార్థిని ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జడ్పీహెచ్ఎస్ ఈదుల బయ్యారం, కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల పిడి పల్లె రమేష్ రెడ్డి తెలిపారు




## ఏఐవైఎఫ్ చిలుకూరు గ్రామ కమిటీ ఎన్నిక

*చిలుకూరు, నవంబర్ 6, ప్రభాతవా*

ఏఐవైఎఫ్ చిలుకూరు గ్రామ నూతన కమిటీని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ సమక్షంలో గురువారం పాత చిలుకూరు పుట్టపాక శ్రీనివాస్ భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బాలెబోయిన మహేష్, కార్యదర్శులు కస్తూరి నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా రేపు నాగుల్, ఉప అధ్యక్షులుగా కాంపాటి రంజిత్, కొండ రాంబాబు పోతురాజు పుల్లయ్య, సహాయ కార్యదర్శులుగా షేక్ నజీర్, దశరథ వీరబాబు, సాగి సాయి తేజ,కోశాధికారి పిల్లుట్ల సంకీర్త లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## బీరువా బహుకరణ

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాత వార్త:*



19992000 విద్యా సంవత్సరంలో స్థానిక కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు బీరువా బహుకరణ చేశారు. 20వేల రూపాయలు విలువచేసే బీరువాను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్యాణి, దుర్గ, వీరయ్య, రామకృష్ణ, శ్రీను, షరీఫ్, అంజయ్య, రాకేష్, రాజేష్, బ్రహ్మయ్య, సత్యనారాయణ, సుహాసిని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి గురువారం విరాళం ప్రకటించారు. కోదాడ పట్టణానికి చెందిన బొడ్ల వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి మాధవి, కుమార్తెలు కీర్తి, వర్షిని రూ.16,116 తోపాటు 50 కట్టల సిమెంటు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ కోశాధికారి వందనపు సూర్యప్రకాశరావు. ఉపాధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు (బాబు) బుస్సా మహేష్ . దివ్వెల శ్రీనివాసరావు గజ్జిఆప్పారావు వందనపు మోహన్ రావు వందనపు దయాకర్ బోనగిరి ఉపేందర్. వందనపు చంద్రమోహన్తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 6, ప్రభాతవార్త:*

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను కేంద్రలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను గురువారం పరిశీలించి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులతో మాట్లాడారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాల నుండి వరదలు వడగాలులు వల్ల నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి పకృతి విపత్తు నిధుల నుండి నష్టపరిహారం రాకపోవటం బాధాకరమన్నారు .సంపన్నులకే వేలకోట్ల రుణమాఫీ చేస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం అయింది ఎద్దేవా చేశారు .రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడవద్దని అన్నారు.రైతులకు ఎకరానికి 10000 రూపాయలు చొప్పున రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి నిధులు హక్కులు వాటా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం వివక్షత చూపిస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మకు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తూ రైతులను నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పిచ్చయ్య ఎలక వెంకటరెడ్డి రణబోతు శ్రీనివాసరెడ్డి గుండు శ్రీను గుండు గోపయ్య గుండు చిన్న లింగరాజు కాసాని వెంకటేశ్వర్లు భడేటి శ్రీను మహేషు వెంకన్న బుచ్చిరాజు పాల్గొన్నారు.

# గురుకులంలో ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడలు..

## విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలి..

హాలియా (నాగార్జునసాగర్.) ప్రభాతవార్త నవంబర్ 6

నందికొండ:విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని పూర్వ విద్యార్థి, సైబర్



క్రైమ్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో!!!జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రవణ్ కుమార్ గురువారం ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఆ తరువాత విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి శాంతికపోతాన్ని ఎగురవేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని!!!క్రీడల వ!!!ల్లవిద్యార్థులు శారీరిక బలంతో పాటు!!!!మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు.!!!!క్రీడల్లో రాణించిన వారు భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణిస్తారని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాస్థాయిలో 16 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీలో పాల్గొంటున్నారు!!!గురువారం జరిగిన క్రీడాంశాలలో గెలుపొందిన జట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అథ్లెటిక్స్ !!!100 మీట!!!ర్లపరుగు పందెం!!!విభాగంలో స్థానిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం గణేష్ ప్రథ!!!మస్థానంలో నిలవగా. షాట్ పుట్ విభాగంలో!!!ఎస్ ఓ ఈ అనంతారం!!!పాఠశాల జట్టు, లాంగ్ జంప్ విభాగంలో మూసి పాఠశాల జట్లు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక కబడ్డీ పోటీలో!!!చిలుకూరు, !!!అనంతారం జట్లు!!!పోటీ పడగా అనంతారం జట్టు విజయం సాధించింది. వాలీబాల్ పోటీలో నాగార్జునసాగర్, సూర్యాపేట జట్లు పోటీ పడగా నాగార్జునసాగర్ జట్టు విజయాన్ని అందుకుంది. కోకో క్రీడలో



రాజపేట, అవంతీపురం జట్లు పోటీ పడగా రాజపేట జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ సభ్యులు శివాజీ రాజ్, నాట్కో ఫార్మా!!!అధికారి చంద్ర చంద్రశేఖర్, పాఠశాల ఏటీపీ సంతోష్, !!!పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు జ్యోతి, అరుణ పి ఈ టి లు నరసింహ, జానకిరామ్, !!!డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్త మ్యాచర్ మిషన్ల ఏర్పాటు.....

రాజాపేట, నవంబర్ 6, ప్రభాతవార్త:

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొత్త మ్యాచర్ మిషన్ల ఏర్పాటు త్వరలో జరగనుందని రైతులకు ఎలాంటి నష్టం కలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ విభాగం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రాజపేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయనే ఆకస్మికంగా సందర్శించి రికార్డులు రెవెన్యూ పరిధిలో ఇతర వివారాలను అడిగి తెలుసుకున్నా అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ మిషన్లు సరిగ్గా పనిచేయలేదని వెంటనే వాటి ని రిపేర్లు చేయించినట్లు, కొత్త మిషన్లు సరఫరా అయ్యేందుకు జాప్యం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ఇప్పటివరకు 40000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్టు వివరించారు. కేంద్రాలలో 47 ఆటోమేటిక్ యాడి క్లీనర్లు 250 క్లీనర్ లను ఏర్పాటు చేసి ఇతర సదుపాయాలను కూడా కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ భూములలో ఉన్న కొన్నిచోట్ల రైతుల కోసం ప్రత్యేక షెడ్యూల్ నిర్మించినట్లు బోర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. సన్నాలకు బోనస్ వెంటనే జరుగుతుందని జాప్యం ఉండదన్నారు. జిల్లాలో 97 మంది ఏఈవోలు ఉండగా ప్రతి ఒక్క ఏఈఓ కు నాలుగు నుండి ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జి ఉండగా వారికి ఇబ్బందులతోపాటు రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతుందని జెసి వివరించారు. వర్షాలు కూడా ధాన్యం కొనుగోలుకు ఆటంకంగా మారాయని, పత్తి రైతులకు మరింత ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. స్లాట్ బుకింగ్ ద్వారా వత్తి రైతులకు అన్యాయం జరగకుండా దళారీల ప్రమేయం లేకుండా ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో మొత్తం 318 మంది జి పి ఓ లు అవసరం ఉండగా 150 మంది ఉన్నారని చెప్పారు. 160 మంది లైసెన్సు ఉన్న వారికి



సర్వేర్లుగా నియామక పత్రాలు ఇచ్చినట్లు వారు చేయాల్సిన పనులను చెప్పారు. ప్రస్తుతం సాదా బైనమాల పరిశీలన కొనసాగుతుందని మొత్తం జిల్లాలో 15,40 నా దరఖాస్తులు రాగా రాజపేట మండలంలో 970 ఉన్నాయని అన్నారు. దాదాపు రెండున్నర లక్షల యూనిట్ల రేషన్ కార్డులు జిల్లాలో ఉన్నాయని కొత్తగా 1,50,000 యూనిట్లు చేరాయని చెప్పారు. రేషన్ షాపులలో ఉన్న 1200 టన్నుల పాత బియ్యం ప్రభుత్వ ఆదేశాల తర్వాత నిర్ణయాలు తీసుకొని ఉన్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో నాయబ్ తహసిల్దార్ ఉపేందర్, ఆర్. ఐ. నర్సింలు, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్, చందు, శేఖర్, ఇతర ఉద్యోగులు అధికారులు ఉన్నారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైరా టౌన్ 6 (ప్రభాత వార్త)

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని వైరా ఎస్సై రామారావు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేజీ సిరిపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన సురక్షి త గ్రామ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుదని తెలిపారు. బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత




తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు. అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం, బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 18004198588 లేదా1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ప్రచారంలో మండల నాయకులు.

త్రిపురారం. నవంబర్ 6. ప్రభాతవార్త:.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా నాగార్జున సాగర్ శాసద నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ 268 నెంబర్ బూతులు ఓ టర్ల ను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, నాయకులు వెంకట్ రెడ్డి వీరయ్య, నాగరాజు, బాలకృష్ణ తదితరులున్నారు.

## బేకరీ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడి..

హాలియా (నాగార్జునసాగర్ )ప్రభాతవార్త నవంబర్ 6




నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక మహాత్మ జ్యోతిబావ్రాలే గురుకుల పాఠశాల ప్రక్కనే ఉన్న మణికంఠ బేకరీపై గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిశాంపిల్ సేకరణ జరిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేకరీ నిర్వహిస్తున్న యజమాని ఇంట్లో కాలపరిమితి దాటిన ముడి పదార్థాలను వినియోగి స్తున్నట్లు గుర్తించామన్నారు. ఫంగస్ పట్టిన పదార్థాలు పాడైపోయిన గ్రుడ్లు, హానికారక రంగులను వినియోగిస్తున్నారని, ఎక్కడా నిబంధనలు పాటించడం లేదని ఆయన తెలిపారు. ప్రక్కనే గురుకుల పాఠశాల ఉండటంతో విద్యార్థుల అరోగ్యాలతోచెలగాటమాడుతున్నారని ఈ విషయంలో విద్యార్థులు జాగ్రత్త వహించాలని వాటి జోలికి పోవద్దని ఆయన అన్నారు నిబంధనలు పాటించని ఈ బేకరీకి నోటీసులు జారీ చేసి నె రోజులు సీజ్ చేస్తున్నట్లు అయన అన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

హాలియా, ప్రభాతవార్త నవంబర్ 6



అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిదిలోని నాలుగోవ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గారెడ్డి తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. మొదటి విడత లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్, షేక్ ఆన్వరుద్దీన్, చేరుపల్లి ముత్యాలు, గోపిశెట్టి వెంకన్న, మున్సిపల్ సిబ్బంది, సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై కార్మిక ఉద్యమాలకు కదలాలి



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 06, ప్రభాత వార్త :*

కార్మిక వర్గ హక్కుల సాధనకు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను పిలుపునిచ్చారు గురువారం హుజూర్ నగర్ పట్టణ సిఐటియు కార్యాలయం లో జరిగిన కార్మికుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక వర్గం పోరాడి సాధించుకు న్న 44 చట్టాలను రద్దుచేసి వాటి ని 4 లేబర్ కోడ్ లు గా మార్చి కార్మిక వర్గాని కి అన్యాయం చేస్తుందన్నారు. దేశంలో బడా పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రెడ్ కార్పెట్ వేస్తూ కార్మికులను నట్టేట ముంచుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ తో పాటు సహజ సంపద మొత్తం బడా కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు, అప్పులు ఎగ్గొట్టే వ్యక్తులకు అందించడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముం దు కార్మికవర్గానికి ఇచ్చిన హామీ లు పూర్తి గా అమలు చేయాల న్నారు కార్మికుల సమస్యలపై చర్చించడానికి ఈ నెల 17, 18 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహించే సిఐటి యు జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చా రు. ఈ సమావేశంలో మున్సిపా లిటీ కార్మిక సంఘం అధ్యక్షుడు దుర్గారావు, నాయకులు సైదులు వీరబాబు, సైదులు, కుమా రి, దేవకరుణ, శీను, రమణ వెంకటేశ్వర్లు వీరమ్మ తది తరులు పాల్గొన్నారు

## రామాలయంలో కోటి దీపోత్సవం



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి



దేవాల యంలో గురువారం కార్తీక మా సం సందర్భంగా మహిళా భ క్తులచే కోటి దీపోత్స వం కార్య క్రమం వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు దేవాలయం లో ఆలయ అర్చకులు కార్తీక మాస సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణ అధి కారి కొండారెడ్డి, ఆలయ కమిటీ నాయకులు గజ్జి ప్రభాకర్, కంచర్ల అరవింద్ రెడ్డి, పొను గుపాటి అశోక్ కోటా సూర్య ప్రకాష్ రావు, కీతా మల్లికార్జున రావు, మహిళా భక్తులు పాల్గొ న్నారు

## ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించిన డిఎస్ఓ

*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*

జిల్లా సివిల్ సప్లై అధికారి డి.చందన్‌కుమార్ పలు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలను గురువారం పరిశీలించారు. సివిల్ సప్లై డిటి కిరణ్‌తో కలిసి కొత్తగా ఏజెన్సీ ద్వారా ఇచ్చిన మీటర్లను సంబంధిత మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో ట్యాగ్ చేయడం లాంటి వాటిని పరిశీలించారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సీసీఐ వద్ద పత్తి విక్రయానికి రైతుల అవస్థలు

*కారేపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త*

సీసీఐ కొనుగోలు కేంద్రాలుతెరుచుకున్నా...పత్తి రైతులకు తేమ కష్టాలు తప్పడం లేదు. తేమ శాతం పేరుతో కొర్రీలు ఎదురవుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రస్తుత తుపాను ప్రభావంతో తేమ తగ్గే పరిస్థితులు లేకపోగా.. 12 శాతం లోపు తేమ నిబంధనను మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కారేపల్లి జిన్నింగ్ మిల్లు యందు ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు కేంద్రానికి గురువారం పలువురు రైతులు 15 ట్రాలీలను పత్తి విక్రయించేందుకు వచ్చారు. అయితే 20 శాతం పైగా తేమ ఉందని సాకుతూ రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేసేందుకు నిరాకరించారు. దీంతో విధి లేని స్థితిలో రైతులు ఇంటికి తిరిగి తీసుకెళ్లారు.12 శాతం లోపు ఉం టేనే కొనుగోలు చేస్తామని తెలపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో రైతులు మిర్చి సాగు తగ్గించి 13 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు అయితే జూలై, ఆగస్టు, సెప్టెంబర్ అక్టోబర్ నెలలో సాధారణానికి మించి వర్షాలు కురవడంతో చేలల్లో నీరు నిలిచి పత్తి మొక్కలు ఎదగలేదు. ఫలితంగా దిగుబడి ఎకరాకు 46 క్వింటాళ్లే వస్తోంది. ఇప్పుడు మోంథా తుపాను కారణంగా పత్తి దెబ్బతింటుండగా.. రైతులు చేలలోనే



ఉంచుతున్నారు.12 శాతంలోపు తేమ ఉంటేనే.. కొనుగోలు చేయాలనిసీసీఐ విధించిన తేమ శాతం నిబంధన రైతులకు ఇబ్బందిగా మారింది. ఈ ఏడాది వరుసగా కురిసిన వర్షాలు, ప్రస్తుత మోంథా తుపానుతో ప్రభావంతో తేమ శాతం అధికం కావడంతో పాటు మంచు కురుస్తుండడంతో అధిక తేమ శాతం నమోదు అవుతుంది.సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన చెందిన వెంకటేశ్వర్లు తనకున్న ఆరెకరాల్లో పత్తి సాగు చేశాడు. కొద్ది రోజులుగా పత్తి తీస్తున్నా, వర్షాలతో తేమ ఎక్కువగా ఉండడంతో ఆరబెట్టాడు. ఇప్పుడు తుపాన్ ప్రభావంతో తేమ తగ్గే పరిస్థితి లేక.. మద్దతు ధర కష్టమేనని వాపోతున్నాడు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లై అధికారి

*వైరా రూరల్ నవంబర్ 6 (ప్రభాతవార్త)*



పూసలపాడు సొసైటీ పరిధిలోని పిపిసి పూసలపాడు మరియు పిపిసి నారపనేనిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సివిల్ డీఎస్ఓ చం దన్ కుమార్ మరియ ఆర్ ఐ గురు వారం పరిశీలించారు. తేమశా తం రాగానే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశామని మరియు మిల్లులు కూడా ట్యాగ్ చేయడం పూర్తయిందని తెలిపారు .అలాగే ధాన్యం తేమశాతం ను కొత్తగ ఏఎంసీ ద్వారా ఇచ్చిన మీటర్ల ను పరిశీలించారు పాత మీటర్ల కి కొత్త మీటర్ల కి తేమ శాతం తేడా అధికంగా ఉండటం గుర్తించారు. వెంటనే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే జాయింట్ కలెక్టర్ మీటర్లని ఇచ్చి కొత్తవి తీసుకోమని తెలియచేశారు. అట్టి మీటర్ల పై డిఫెక్ట్ అని రాసి మీటర్ల ను ఎవరికి ఇవ్వొద్దని సంబంధిత అధికారులును ఆదేశించారు. అలాగే దాచపురం చెక్ పోస్ట్ నీ కూడా తనిఖీ చేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు , సంఘ కార్యదర్శి బి. చిన్న కృష్ణయ్య మరియు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నకిలీ ఆఫర్లను నమ్మొద్దు

*కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:*

పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.శ్రీకాంత్ కోరారు.ముఖ్యంగా ఖిఉచితంఖి లేదా ఖిఉత్తమ ఆఫర్లుఖి వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని పోలీసు ల ఆధ్వర్యంలో పోలీసులు, పొన్నెకల్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరగాళ్లు ప్రతి రోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నా రని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్ర మత్తత చాలా అవసరమని అన్నారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలు చుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మ వద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు.'




## అభినవ్ రామ్ అద్భుత ప్రతిభ

*చండూరు, 6 నవంబర్, ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ కి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ప్రత్యేక శిక్షణలో 9వ వార్డుకు చెందిన భూతరాజు నరేష్ శ్రీలత కుమారుడు 10 సంవత్సరాల వయసుగల అభినవ్ రామ్ రామ్ గురువారం భారతదేశంలోని రాష్ట్రాల రాజధానులను 17 సెకండ్లలో, అదేవిధంగా ఆసియా ఖండంలోని 49 దేశాల రాజధానులను 38 సెకండ్లలో ఎటువంటి తడబాటు లేకుండా అనర్గళంగా చెప్పాడు. అత్యంత ప్రతిభగల విద్యార్థి అభినవరామ్ ఉన్నత విద్యలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి తన ప్రతిభ పాట వాల తో దేశాభివృద్ధికి తోడ్పాటు అందించేలా అద్భుత విజయాలు సాధించాలని ఉపాధ్యాయుడు మహేష్ ఆకాంక్షి ంచారు.

## భారత గడ్డపై వందేళ్ళ చరిత్ర సిపిఐదే.



*చండూరు రూరల్, 6 నవంబర్, ప్రభాతవార్త:*

భారత గడ్డపై సిపిఐది వందేళ్ళ చరిత్ర అని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించిన పార్టీ సిపిఐ అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహోతర తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టులని అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో సిపిఐ శతవసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుంది అన్నారు. 18వ తేదీన చండూరు మండలానికి చేరుకుంటున్న బస్సు జాతను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎలాంటి తేమ శాతం లేకుండా ధాన్యాన్ని, పత్తిని కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, కర్నాటి వెంకటేశం, బండమీది వెంకటేశం, గంట రమేష్, సిహెచ్ ఉషయ్య, తిరిగి సంజీవ, పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమోతు, రావుల

*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*

తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమోతు మోహన్‌రావు, రావుల రాజబాబులను ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ గురువారం తల్లాడ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా సీనియర్ నాయకులు సాయిని ప్రకాష్ రావు జెండా ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ మహాసభలో డివిజన్ అధ్యక్షులుగా నల్లమోతు మోహన్‌రావు, కార్యదర్శిగా రావుల రాజబాబుతో పాటు 17 మందితో నూతన కమిటీను ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ, దేవాలయ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు

**నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి**



**చిట్యాల రూరల్, నవంబర్ ౦6, ప్రభాతవార్త :** ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన భూములను ఎవరైనా వ్యక్తిగతంగా లేదా రియల్ ఎస్టేట్ సంస్థల పేరుతో వాడుకుంటే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ ఆర్డీవో వై.అశోకరెడ్డి హెచ్చరించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీతిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూముల నుండి ఒక రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్‌కు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేస్తోందని ఇటీవల గ్రామస్థులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి తో పాటు తదితరులు జిల్లా కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం నల్గొండ ఆర్డీవో వై. అశోకరెడ్డి ఆభూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 201లో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి 77.32 గుంటల భూమి ఉందని, అదే సర్వే నంబరులో 23.09 గుంటల ప్రభుత్వ భూమి, గతంలో మూడెకరాలు ఆసైన్డ్ చేశారని తెలిపారు. త్వరలోనే ఆలయ భూములకు ఆనుకుని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి, గ్రామస్తుల సమక్షంలో సర్వే చేయించి హద్దులు నిర్ణయిస్తామన్నారు. దేవాలయ భూములు ఆక్రమణకు గురికాకుండా దేవాదాయ శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఇంచార్జ్ తహసీల్దార్ బి. విజయ, దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రహదారులకు మరమ్మతులు చేపట్టాలి : డీవైఎఫ్ఐ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు పరిశ్రమలకు సంబంధించిన భారీ వాహనాల రాకపోకల వల్ల పూర్తిగా దెబ్బతిన్న బీటీ రహదారులకు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డీవైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు పేరేపల్లి, వెలిమినేడు పిట్టంపల్లి మధ్యన కంకర తేలి, గుంతల మయమైన బీటీ రహదారులను గురువారం ఆయన డీవైఎఫ్ఐ మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమినేడుతో పాటు సమీప గ్రామాల పరిధిలో ఉన్న వివిధ పరిశ్రమలకు సంబంధించిన భారీవాహనాలు తరచూ ఈ రహదారులపై ప్రయాణించడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిపోయిందన్నారు. ఈరహదారిపై ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ప్రయాణించాలంటే జంకుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలు జరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలను కొనసాగిస్తున్నా ప్రజలకు కలిగే ఇబ్బందులపై కనీసం స్పందించడం లేదని వాపోయారు. రోడ్డు సామర్థ్యానికి మించి వందలాది భారీలారీలు, ట్యాంకర్లు నిత్యం ప్రయాణించడం వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి, బురదమయంగా మారాయని తెలిపారు. ఎన్నిసార్లు విన్నవించినా పరిశ్రమల యాజమాన్యాలు స్పందించడం లేదని ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారులను మరమ్మతు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు కూరాకుల బాలు, గోలి సాయికిరణ్, గోలి సాయి విగ్నేష్, మెరుగుమల్ల సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన వ్యర్థాలు తిన్న గొర్రెల మృతిపై అధికారుల విచారణ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**





చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామ శివారులో గత నెలలో రసాయన వ్యర్థాలను తిని పదుల సంఖ్యలో గొర్రెలు మృతి చెందిన ఘటనపై జిల్లా అధికారులు స్పందించారు. పిట్టంపల్లి గ్రామానికి చెందిన రైతు, గొర్రెలకాపరి మెట్టు లింగయ్య చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో గురువారం నల్లగొండ ఆర్డీవో వై. అశోకరెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామ శివారులోని ఫ్యూజన్ రసాయన పరిశ్రమ నుండి వ్యర్థాలను పిట్టంపల్లి గ్రామ శివారులో వదిలేయడంతో వాటిని తిన్న గొర్రెలు మృత్యు చెందగా, మరో ముప్పై గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయని తెలిపారు. రైతు విన్నపాలను ఆలకించిన ఆర్డీవో అశోకరెడ్డి మాట్లాడుతూ బాధిత జీవాల పెంపకందారులకు తగిన నష్టపరిహారం అందజేసి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. రసాయన వ్యర్థాలను వదిలివేసిన పరిశ్రమ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి రమేష్, హౌజింగ్ పీడీ ఎస్పీ రాజ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎం. వెంకన్న, ఏఈఈ శంకర్‌బాబు, ఇంచార్జ్ తహసీల్దార్ బి. విజయ, చిట్యాల మున్సిపల్ కమిషనర్ డి. శ్రీను, చిట్యాల పశువైద్య అధికారి డాక్టర్ వి. అభినవ్, ఆర్ఐ కె. అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**వెంకటాపురం ప్రభాత వార్త,**

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలనే ఉద్దేశంతో వెంకటాపురం మండలంలోని మూడు క్లస్టర్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, కేఎన్ బయోసైన్సెస్ కంపెనీ సంయుక్తంగా రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఆయిల్ పామ్ సాగు విధానం, నీటి సదుపాయం, ఫెర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలు నియంత్రణ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర వివరాల గురించి ఉద్యాన శాఖ అధికారి కోపిరి లావణ్య, వ్యవసాయ అధికారి నవీన్, ఆయిల్ పామ్ ప్రతినిధులు సత్యేంద్ర, సాంబశివ రావు రైతులకు క్షుప్తంగా వివరించారు. మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. లావణ్య మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జ్ తప్పనిసరిగా 20 ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా పుస్తకం, వన్ బి ,ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం, ఫోటో, డాక్యుమెంట్స్, డిడి అమౌంటు ఆయిల్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులు మిగతా వారికి సైతం అవగాహన కల్పించి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఏఈఓ లు, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు సత్యేంద్ర, సాంబశివ రావు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**





చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామాన్ని జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలు మేరకు నాణ్యతతో నిర్మించాలని పలు సూచనలు చేశారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యం విక్రయించేందుకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమశాతం, నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ్మ, మండక వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, ఏఈవో వీణ కుమారి, బిల్ కలెక్టర్ మేడి సుధాకర్, రైతులు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, బొడిగె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 06 :**

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఏటూరు నాగారం డిగ్రీ బాలికల గురుకులకళాశాల విద్యార్థినిలు మేఘన, కీర్తనలు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల ,పిడి. డి .అరుణలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ ఖో ఖో పోటీలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించగా తమ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.టీచర్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్ టి డబ్ల్యూ ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో నేటి నుండి జరగబోయే 58 వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు.రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించి కళాశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా క్రీడా నైపుణ్య ప్రదర్శించి రాణించాలని , జాతీయ స్థాయిలో క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అన్నారు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ల గంతలు కట్టుకొని నిరసన

ప్రభుత్వ తీరు మారకుంటే బలమైన ఆందోళనలు నిర్వహిస్తాం..

కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్




**నల్గొండ. ప్రభాతవార్త . నవంబర్ 6.** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం ..ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి షంకర్. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను చదువు కు దూరం చేయడం కోసం కంకణ గట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ,పారామెడికల్ బీటెక్ ,పీజీ కళాశాల యజమాన్యాలు సమ్మె కళాశాలలో విజిలెన్స్ దాడులు చేస్తున్నారు. తప్ప పేద మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెంట్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడంలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైవేట్ కళాశాలలపై కోపంతో పంతాలకు పట్టింపులకు పోయి ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా వారి చర్చలు సఫలం కాకుండా ఉంటే పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో విద్యార్థులు సిలబస్ కోల్పోయే ప్రమాదం ఉందని తక్షణమే వారితో చర్చలు జరిపి ప్రభుత్వం ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సజావుగా కళాశాలలో తెరిచే విధంగా చేయాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో జరిగే డిగ్రీ పరీక్షలు సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని పునరాలోచించేసి స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అందరిని కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రియాజ్, టిల్లు, శివశంకర్, వరుణ్, సాయి వెంకట్, మహేష్, ఆరీఫ్, పహద్ సందీప్ దీక్షి త్ కోటేష్,వినయ్, తదితరులు పాల్గొన్నారు

# ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్‌జాతీయ ప్రధాన కార్యదర్శిగా..మాచన రఘునందన్




**నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్ 6**

గురువారం నాడు నల్గొండలో మీడియా సమావేశం మాట్లాడుతూపాత పింఛను పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని.. పాలకులు ఎవరైనా భాగస్వామ్య పింఛను పథకం రద్దు చేసి తీరాల్సిందేననిఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్)జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన నల్గొండ లో..మాట్లాడారు.వివిధ రాష్ట్రాల అధ్యక్షుల తో..గురువారం ఉదయం జూమ్ సమావేశం జరిగిందని..ఈ సందర్భంగా దక్షి ణ భారత దేశం ప్రతినిధి గా.. తెలంగాణ నుంచి హాజరైన తనను ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్టు. ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ అధ్యక్షులు మంజీత్ సింగ్ స్పష్టం చేసినట్టు రఘునందన్ వివరించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు కొత్త పెన్షన్ పథకం లో ఉన్నారని రఘునందన్ స్పష్టం చేశారు.2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ లో భాగస్వామ్య పింఛను పథకం అమలు ప్రారంభం అయ్యిందని,ఉద్యోగం అంటేనే ఒక సామాజిక భద్రత కాగా.. సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగి కి అర్థిక భద్రత తో పాటు సామాజిక భద్రత కూడా ఉండదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.ప్రమాదవశాత్తు ఎవరైనా సి పి ఎస్ ఉద్యోగి కి అవాంఛనీయ సంఘటన కు గురైతే కనీసం లక్ష రూపాయలు కూడా వారి ఖాతా లో ఉండవని, అటువంటపుడు పెన్షన్ రాని ప్రభుత్వ ఉద్యోగం కన్నా ప్రైవేటు ఉద్యోగమే మిన్న అన్న భావన ను కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు.ఈ నెల 9 న కొత్త ఢిల్లీ లో జరిగే సమావేశానికి హాజరు కావాల్సిందిగా తనను ఆహ్వానించారని "మాచన" తెలిపారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :** వానాకాలం ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేందుకు మిల్లర్లు తమకు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సిద్ధార్థ రైస్ మిల్లును గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు చేరిన ధాన్యం లారీల వివరాలలు, తేమశాతం, నాణ్యతను మిల్లు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో గత పదోరోజుల నుండి ధాన్యం రైస్ మిల్లులకు రాలేదని, ప్రస్తుతం మిల్లులకు ధాన్యం వస్తుందని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుబడి చేసుకునేలా రైస్ మిల్లర్లు తమకు సహకరించాలన్నారు. ధాన్యం బస్తాలు నిల్వకు సరిపడా స్థలం, హమాలీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే దిగుమతి చేసుకోవాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం దిగుమతిలో ఆలస్యం చేయకుండా మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం పరిసరాల్లోని యాచకులకు గురువారం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చలికి వణుకుతున్న యాచకులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్కరిలో సేవాభావం పెరగాలని, చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు తమవంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న హరికృష్ణను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు భోజరాజు శకుంతల, హైమ, ఎల్లయ్య, రాంబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# శిశు విక్రయాలు,బాల్య వివాహాల పట్ల ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి.చందన,జి. సరిత





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 6** గురువారం ఉదయాదిత్య భవన్ లో మహిళా,శిశు సంక్షేమ,సంక్షేమ శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో వారు మాట్లాడుతూజిల్లాలో పాఠశాలలు, అంగన్ వాడీ, శిశు సంరక్షణ కేంద్రాలు సందర్శించి పిల్లల సంక్షేమం, భద్రత, విద్యా సదుపాయాలు ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టి శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలు విద్య పట్ల ఆకర్షితులై చదువుకుంటే జీవితం బాగుంటుందనెలా వారిని ప్రోత్సహించాలని చెప్పారు.పిల్లల భద్రతపై పాఠశాల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, మూత్ర శాలలు శుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారిని సొంత బిడ్డలా కాపాడు కోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందించే ప్రతిరూపాయ చివరి పిల్లవాడి వరకు అందే విధంగా చూడాలని కోరారు.జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడీ,బి సి సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి డి టిడి ఓ చత్రు నాయక్, ట్రైబల్ ఆర్ సి ఓ. బలరాం ,డి సి పి ఓ గణేష్,ఎంఈఓ లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన మామిడాల విద్యార్థులు.

తిప్పర్తి నవంబర్ 6 ప్రభాతవార్త



తిప్పర్తి మండలం లోని మామిడాల హై స్కూల్ విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జెర్రిపోతుల కీర్తి, బాలుర విభాగంలో బుచ్చాల రాంచరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు కొమరాజు యాదగిరి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెలలోనే నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని, మా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కు ఉత్తమ శిక్షణ ను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బేడుదూరి సురేందర్ రెడ్డి ని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్టాఫ్ !! గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యం

బీబీనగర్, నవంబర్ 6 ప్రభాతవార్త

: సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష ్యమని సెర్ప్ అదనపు సీఈఓ కాత్యాయని అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో ఉల్లాస్ నవభారత్ సాక్షరతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య ప్రాముఖ్యత, పౌష్టికాహారం, జెండర్ సమానత్వం, కొత్త సంఘాల ఏర్పాటు, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ప్రాధాన్యతను సమావేశంలో వివరించారు. బీబీనగర్ మండల సమైక్య చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె అభినందించారు. అనంతరం డిఆర్డివో నాగిరెడ్డి



ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహిస్తున్న యూనిట్లు పాల ఆధారిత ఉత్పత్తుల మిల్క్!! పార్లర్, ఫ్లోర్ మిల్లు, ఆయిల్ మిల్లు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. సభ్యులతో ముఖాముఖిగా మాట్లాడి, యూనిట్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డివో జంగారెడ్డి, డిపిఎం రవీందర్, పియం మీన, సిసిలు శ్రీలత, పద్మద, నరశురాం, మండల సమాక్య అద్యక్షురాలు ప్రజావాణి, తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల, నవంబర్ 6 ప్రభాతవార్త

రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ సూచించారు. మండలంలోని మరిపడిగ గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని డాక్టర్ యాకుబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పశువుల ప్రాణాలను ముప్పుకు గురి చేస్తాయని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పశువులకు సమయానుకూలంగా టీకాలు వేయించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా పాలు ఉత్పత్తి కూడా



మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 210 పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల సెంటర్ ఛైర్మన్ రెడ్డి రాజుల మల్లయ్య, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రలు కిష్టయ్య, నరేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం

భువనగిరి రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ తోనే సాధ్యమని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని బీసీ జేఏసీ నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మోన దీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ చట్టాన్ని తీర్మానం చేసి కేంద్రం వద్దకు పంపడమే కాకుండా రాష్ట్రంలోని ప్రతిపక్షాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి దగ్గరికి తీసుకువెళ్లి 9వ షెడ్యూల్లోకి చేర్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాటూరి అశోక్, అతకం లక్ష్మీ ్మనారాయణ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుకల దేవేందర్ , కొంగరి లక్ష్మీ ్మనారాయణ నేత, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బర్రె జహంగీర్ , బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహచారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నాగారం నవంబర్ 6 ప్రభా త వార్త.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. రోగులకు త్రాగటానికి మంచినీళ్లు లేవని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కుక్క కాటు మందు అందుబాటులో ఉంచాలన్నారు. నాగారం పిహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించాలని, మందుల కొరతను నివారించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అటెండర్ లేకపోవడంతో రక్షణ కరువైందన్నారు. ప్రభుత్వం స్పందించి ఆస్పత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, సిగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముందు ప్రైవేట్ డిగ్రీ,పిజీ కళాశాల ధర్నా

భువనగిరి రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డీఈవో రాధ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలల అసోసియేషన్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు నాలుగవ రోజు బంద్‌లో పాల్గొన్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ కళాశాలలు విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్న విషయాన్ని మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మనిపాల్ రెడ్డి, పలు కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టై,బెల్టు,ఐడి కార్డు ల పంపిణీ

తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ గుండాల మురళీధర్ అధ్యక్షన, తొండ గ్రామంలో, జడ్పీహెచ్ఎస్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సుమారుగా 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ డాక్టర్ రమేష్ నాయక్ , క్లబ్ ట్రెజరర్ బి సుందర్ లయన్ కందుకూరు కృష్ణమాచారి ,లయన్ గిరి గౌడ్ ,లయన్ కాకి వెంకట్ రెడ్డి లయన్ డి గణేష్ లయన్ సిహెచ్ మురళి ,లయన్ బుక్క శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# భవిత కేంద్రంలో లీగల్ ఎయిడ్ క్లినిక్

రామన్నపేట, నవంబర్ 6 ప్రభాత వార్త:.

కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించారు. లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మోలిక సదుపాయాలను పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు వివరించారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపిస్ట్ శ్వేత, విద్యార్డులు పాల్గొన్నారు.

# గీతపనివారల సమస్యలను వెంటనేపరిష్కరించాలి

రామన్నపేట, నవంబర్ 6 ప్రభాతవార్త



ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం గీతా పనివారల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సంఘం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత పనివారల కు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు .మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి, టిఎఫ్టిలకు గ్రామాల వారిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీత పనివారల సంఘం సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల సంఘం నాయకులు బాలగోని నర్సింహ్మా, బత్తుల సత్తయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశ్, కూనూరు నర్సింహ్మా, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రామన్నపేట, నవంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై శంకర్ సూచించారు. మాదక ద్రవ్యాల నుండి విద్యార్థులు దూరంగా ఉండాలని గురువారం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథి గా రామన్నపేట ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ హాజరై మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలను రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహీమున్నిస, సిబ్బంది హెడ్ రావుజీ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు షీ టీం సేవల పై అవగాహన కలిగి ఉండాలి

*మిర్యాలగూడ. నవంబర్ 6 ప్రభాతవార్త*

పాఠశాల కళాశాల స్థాయి విద్యార్థినిలు షీ టీం సేవల పై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ తబిత అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు గురువారం పట్టణం లోని నారాయణ జూనియర్ కళాశాలలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసిన ఆమె మాట్లాడారు. మహిళలు యువతులు విద్యార్థినిలకు ఇంటా బయట ఆకతాయిల వేధింపుల నుంచి సత్వర రక్షణ కల్పించేందుకే షీ టీం పోలీసులు పని చేస్తున్నట్లు తెలిపారు. ఎవరినించైనా శారీరక మానసిక సోషల్ మీడియా వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా సమీపంలో ఉన్న పోలీస్ లను




ఆశ్రయించలని కోరారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిదంగా డ్రగ్స్ మత్తు పదార్ధాల వినియోగం వల్ల యువత పక్కదారి పడుతుందని తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ చెడు అలవాట్లకు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త లు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, ఎస్ జి.జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హాలోమాల చలోఢిల్లీ విజయవంతం చేయాలి

*బీబీనగర్, నవంబర్ ప్రభాతవార్త:*

మాల మహానాడు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ సూచన మేరకు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26న హాలోమాల చలో ఢిల్లీ హక్కుల సాధన సభ కరపత్రాలు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరణ చేశారు. సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు లోకదాసు శివ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు మాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉద్యోగులు మహిళలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా



అధ్యక్షులు కట్ట బాలమణి, బెజ్జం శ్రీనివాస్, కట్ట రాజేందర్, లోకదాసు ఉప్పలయ్య, కట్ట వినోద్, బద్దం ఆంజనేయులు, హరిబాబు, మణికంఠ, వర్ధిని, లావణ్య, సునీత, సోనీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ పార్టీలో పలువురి చేరిక

*నాగారం నవంబర్ 6 ప్రభాత త వార్త.*

మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, న్యూడెమోక్రసీ నాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, దంతోలు ధనంజయ్యలు పార్టీలో చేరిన మాలోత్ లచ్చిరాం, మాలోతి వెంకన్న, మాలోతు మోతీలాల్, సురేందర్, మాలోతు సోమ్లానాయక్‌లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యూడెమోక్రసీ పార్టీ చేపడుతున్న ప్రజా పోరాటాలకు కార్యకర్తలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ చేపట్టిన పట్టిన పోరాటాల ఫలితంగానే అనేక ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రజా పోరాటాలే పునాదిగా ఏర్పడిన న్యూడెమో!!క్రసీ పార్టీ దేశవ్యాప్తంగా అనేక పోరాటాల్లో పాల్గొంటుందన్నారు. పేదవాడికి ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడేది న్యూడెమో!!క్రసీ పార్టీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు సంపేట కష్ణమూర్తి, ఎస్‌డి. బడేమియా, తూక్కని లింగారెడ్డి, కాసం వీరయ్య, దిగోజు వీరాచారి, నాతి ఉప్పలయ్య, గాడుదల శ్రీను, పడిశాల సంజవ, పెరమళ్ళ జానీ, బొడ్డు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్ శ్రీకాంత్ పర్యటన

*జాజిరెడ్డిగూడెంనవంబర్06 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్ శ్రీకాంత్ ఈ రోజు మండల పరిధిలోని పలు ప్రభుత్వ సంస్థలను సందర్శించారు.మొదటగా ఆయన అర్వపల్లి గ్రామంలోని పిపిసి (ఎన్డిసిఎంఎస్) కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుతం ఉన్న 38 వరి కుప్పల తూకం ప్రక్రియను పరిశీలించారు. మధ్యాహ్నానికి ఒక లారీ బియ్యం రవాణా చేయనున్నట్లు అధికారులు తెలిపారు.తరువాత పార్సాయపల్లి గ్రామంలోని ఐకేపీ పిపిసి కేంద్రాన్ని పరిశీలించి, ఇప్పటికే 4 లారీలు వజ్ర రైస్ మిల్, బాలెంలకు రవాణా అయినట్లు, ప్రస్తుతం 600 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు సమాచారం పొందారు.అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెంలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం నిల్వలను పరిశీలించి, ఆహార నాణ్యత, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షి ంచారు.తరువాత



అంగన్‌వాడీ సెంటర్-॥ జాజిరెడ్డిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలించి, పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ పర్యటనలో ఏపీవో ఉపేందర్, ఈసీ మహేష్, సూపరిండెంట్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతోమోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

*సూర్యాపేట టౌన్, నవంబర్ 06, ప్రభాతవార్త:*

ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో మోసాలు చేస్తున్న వ్యక్తిని ఎస్సై శివతేజ పట్టుబడి చేసి అరెస్టు చేశారని సూర్యాపేట పట్టణ సిఐ ఏ వెంకటయ్య తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత కొద్దిరోజులుగా సూర్యాపేట పట్టణం, తిరుమలగిరి ప్రాంతాల్లో ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో, జాబులు ఇప్పిస్తామని నాకు చాలామంది రాజకీయ నాయకులు, అధికారులు తెలుసు అని ప్రజలను నమ్మిస్తూ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఇతను పేరు గడ్డం లక్ష్మణ్ కుమార్, తండ్రి రాములు, నివాసం భాష నాయక్ తండా, నివాసి అని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ మూడు కోట్ల రూపాయలు వరకు కాజేశాడని తెలిపారు. ఎవరైనా అమాయకపు ప్రజల్ని మోసం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు...



## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి



*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ నిర్వాహకులను ఆదేశించారు.మండలములోని వెల్జీపూర్, దాచారం గ్రామాలలో గురువారం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.తూకములో తేడాలు రాకుండా చూడాలన్నారు. రైతులకు అసౌఖర్యం కల్పిస్తే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు తెలిపారు.అనంతరం వెల్జీపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్ పనులను పరిశీలించారు.చింతల కుంట పల్లె లో ఉన్న రైస్ మిల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం లతా మంగేశ్వరి,నిర్వాహకులు, రైతులు ఉన్నారు.




## విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలి.

*మిర్యాలగూడ, అక్టోబర్ 6. ప్రభాత వార్త:.*



విద్యార్థులు చదువుతోపాటు శారీరక దారుఢ్యం, స్నేహ సంబంధాలు పెంపొందించే క్రీడలలో నైపుణ్యాలు పెంపొంది ంచుకోవాలని మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో నిర్వహిస్తున్న బీసీ గురుకుల పాఠశాల బాలికల అండర్ 17 జిల్లా స్థాయి క్రీడలను నల్గొండ బీసీ గురుకుల ప్రాంతీయ సమన్వయకర్త ఈ. స్వప్న తో కలిసి ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 14బిసి గురుకుల పాఠశాలలో ఆయా విభాగాలకు చెందిన బాలికలు వివిధ క్రీడాంశాలలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులు గురువులతో పాటు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసేందుకు అంకుఠి త దీక్షతో కృషి చేయాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమిన్ సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. క్రీడలకు ప్రారంభం రోజు వాలీబాల్, కబడ్డీ క్రీడలలో దామరచర్ల జట్లు గెలిచారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల, అవంతిపురం, వేంపాడు గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ ఉమాదేవి, రాజశేఖర్, నవీన్ కుమార్, పి డీలు శ్రీనివాసరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి ఆలయం లో అన్నదానం

*మిర్యాలగూడ. నవంబర్ 6 ప్రభాతవార్త*



కార్తీక పౌర్ణమి వేడుకలలో భాగంగా గురువారం పట్టణం లోని ప్రకాష్ నగర్ శ్రీ లింగమంతుల స్వామి దేవాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కవిత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వార్డు ఇన్చార్జి ఆంగోత్ చక్రి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు భక్తి భావం తో పాటు సేవా ను అలవర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ తదితరులు పాల్గొన్నారు

## కళాకారులు యూనిఫామ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం నవంబర్ 6 ప్రభాత వార్త.*

కళాకారులు యూనిఫామ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌కే యువ భారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాముయాదవ్ అన్నారు. గురువారం మండల పరి!!ధిలోని ఈటూరు గ్రామంలో ఆర్‌కే యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైభీమ్ డప్పు కళా బందానికి ఉచితంగా యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సాంస్కృతిని నిలబెట్టే డప్పు కళాకారులను ప్రోత్సహించేందుకు ఆర్‌కే యువ భారత్ ఫౌండేషన్ తరుపున యూనిఫామ్‌లను అందజేసినట్లు తెలిపారు. . ఆర్‌కే యువ భారత్ పౌండేషన్ ఆద్వర్యంలో ఇప్పటికే గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో విద్య, వైద్యం, యువజన అభివద్ధి వంటి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన గీతరాము యాదవ్, మాజీ సర్పంచ్ కుంభం కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ పేరాల యాదగిరి, ఫౌండేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, కొత్తోజు ఎల్లాచారి, కన్నెబోయిన రాములు, సాయిలు, పేరాల చింటూ, బొల్లెద్ల సురేష్, మొగుళ్ళ నరసింహస్వామి, కన్నెబోయిన మల్లేష్, డప్పు కళాబందం మండల అధ్యక్షులు వంగూరి నరేష్, గ్రామశాఖ అధ్యక్షులు బోడ వెంకన్న, వంగూరి మహేష్, గంగి వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీత పనివారల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

*నేరేడుచర్ల నవంబర్ 6 ప్రభాతవార్త*

గీత వృత్తి లో పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన గీత పనివారల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 132 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని గీతపరివారల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య అన్నారు, గురువారం నేరేడుచర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు గీతపరివారల సంఘం నేరేడుచర్ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నుఉద్దేశించి మాట్లాడుతూ,గీతపరివారలకు ఎక్స్ గ్రేషియా ను ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని గాయాలతో బయటపడ్డ వారికి కనీసం రెండు



లక్షల రూపాయలు చెల్లించాలని, మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం సివిల్ సర్జన్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధారణ పద్ధతిని గతంలో లాగే పునరుద్ధరించాలని రాష్ట్రలోని అన్ని టి ఎఫ్ టీ సహకార సంఘాలతో చెట్లు గీసే గీత కార్మికులందరికీ సంపూర్ణ సేఫ్టీ కిట్స్ అందించాలని కోరారు, రాష్ట్రంలోని గీత సహకార సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు గీతపరివారాల సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పాలకూరి బాబు,గీతపని వారల సంఘం జిల్లా నాయకుడు సోమగాని రామన్న గౌడ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కొప్పు లక్ష్మీ నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు కొండ రాము గౌడ్ గోపగాని మారయ్య గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొమ్రరాజువెంకట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సర్వమత సమ్మేళనం రాజ్యాంగంలో ప్రధాన అంశం.



*మఠంపల్లి. నవంబర్ 06 ప్రభాతవార్త.*

సర్వమత సమ్మేళనం అనేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం లో పొందుపరిచిన ప్రధాన అంశమని హుజూర్నగర్ సిఐ జి చరమంద రాజు అన్నారు గురువారం మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సర్వమత సమ్మేళన సేవా సంఘం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మతం అనే అహంభావం ప్రమాదకరమైన మత్తుమందుతో సమానమని దీనిని ప్రతి ఒక్కరు దూరంగా ఉంచాలన్నారు. మఠంపల్లి మండలం భారతీయ సర్వమత సమ్మేళనానికి నిదర్శనం అన్నారు మండలంలోని మట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం మఠంపల్లి గ్రామంలోని మేరీ మాత దేవాలయం పెదవీడు, రఘునాథపాలెం గ్రామాలలోని ప్రాచీన మసీదులు సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు సహాయపడటానికి మతంతో కులంతో పని లేదన్నారు సర్వమత సమ్మేళన సేవా సంఘం ద్వారా మండల ప్రజలకు ఆపద సమయంలో చేదోడు దొరుకుతుందని భావిస్తున్నానన్నారు సంఘం నిర్వాహకులు వారి యొక్క కార్యక్రమాలు పోలీసు వారితో మిళితమై ఉండాలని కోరారు పేదల కష్టాలను తెలుసుకొని వారికి సేవ చేయాలని సంఘం సభ్యులకు విజ్ఞప్తి చేశారు మనిషి స్థితిగతులను మార్చేది చదువు ఒక్కటేనని పేద విద్యార్థులకు ప్రతిభ గల విద్యార్థులకు చేదోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై పి బాబు సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు వాహబ్, జమీల్, జానీ మియా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ ఆదూరి కిషోర్ రెడ్డి కరీం, మొగిలి మట్టపల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ తహశీల్దార్ గా చల్లా శ్రీనివాస్

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 06, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ ఇంచార్జ్ తహ శీల్దార్(ఎఫ్.ఏ.సి) గా చల్లా శ్రీని వాస్ రావు గురువారం బాధ్యత లు చేపట్టారు హుజూర్ నగర్ తహ శీల్దార్ గా పనిచేసిన నాగార్జున రెడ్డి ఇటీవల గ్రూప్1 పరీక్షలలో మంచి ర్యాంకు పొంది ఏసిటిఓ గా ఎంపికై వెళ్లిపోవడం తో హుజూర్ నగర్ రెవిన్యూ



డివిజనల్ కార్యాలయంలో భూసేకరణ సెక్షన్ లో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న చల్లా శ్రీనివాస్ రావు ను ఇంచార్జ్ తహశీల్దార్ (ఎఫ్ఏసి) గా నియ మిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వు లు జారీ చేయడంతో హుజూర్ నగర్ తహశీల్దార్ (ఎఫ్ఏసి) గా చల్లా శ్రీనివాస్ రావు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా తహశీ ల్దార్ శ్రీనివాసరావుకు, కార్యాల య అధికారులు సిబ్బంది, అలా గే ఆర్డీవో కార్యాలయ అధికారు లు సిబ్బంది అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.

## 9న కాకతీయ కమ్మవారి వనమహోత్సవం

*నేరేడుచర్ల నవంబర్ 6 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ ఈనెల9 న కాకతీయ కమ్మవారి తృతీయ వనమోత్స వాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ అధ్యక్షులు యారవ సురేష్ గురువారం తెలిపారు, కార్తీక వన మహోత్స వ కార్యక్రమానికి గరిడేపల్లి నేరేడుచర్ల పాలకీడు మండలాల కమ్మ బంధువులందరూ వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పవిత్ర కార్తీక మాసములో నిర్వహించే వనమహోత్స వంలో ఉసిరి చెట్టు దీపోత్స వ పూజలు అతిథుల ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తో పాటు ఆత్మీయుల సహపంతి భోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## హుజూర్ నగర్ ఎంపీడీవోగా దేవిరెడ్డి సుమంత్ రెడ్డి

*హుజూర్నగర్ రూరల్ ,నవంబర్ 6,ప్రభాతవా*



హుజూర్నగర్ నూతన ఎంపీడీవో గా దేవి రెడ్డి సుమంత్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన గ్రూప్1 క్యాడర్ లో ఎంపీడీవోగా సెలెక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా సుమంత్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో హుజూర్ నగర్ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కు అభినందనలు తెలిపారు.

## వర్షాల వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 6, ప్రభాత వార్త :*

ఇటీవల కురిసిన వర్షాల కు పంట నష్టం పోయిన రైతుల వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీ లించి నమోదు చేసి నష్టపరి హారం రైతులకు అందించే విధం గా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకట రెడ్డి, కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం లు అన్నారు. గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు పంట నష్ట పోయిన రైతుల తో కలిసి ఆందోళన, ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంట చేతికొచ్చే సమయంలో నేలకొరిగి రైతులకు అపార నష్టం జరిగిం దని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్ట పోయిన వారి వివరాలు సమగ్రంగా పూర్తి స్థాయిలో సేకరించి నష్ట పరిహా రం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోసనబో యిన హుస్సేన్, పంగ కృష్ణ, బొం త బ్రహ్మ రెడ్డి, దేవరం వెంకట రె డ్డి, ఎర్రద్దు శంకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ



*నేరేడుచర్ల నవంబర్ 6 ప్రభాతవా*

నేరేడుచర్ల మండలం దాసారం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 26,500 రూపాయల విలువగల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలొ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లు బట్టు మధు,చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి ,ఉపాధ్యక్షులు కె.వి సూరిబాబు ఉపాధ్యాయులు పుల్లయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నాయని సుధాకర్ పాల్గొన్నారు.

## ఉద్యోగ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



*నేరేడుచర్ల నవంబర్ 6 ప్రభాతవార్త*

తెలంగాణ ఇంటర్ విద్యా మండలి ఆదేశాల మేరకు వృత్తి విద్య విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉద్యోగ శిక్షణతో బంగారు భవిష్యత్తు చేకూరుతుందని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జీప్రిన్సి పల్ పి వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వృత్తి విద్య మొదటి, ద్వితీయ సంవత్స రం విద్యార్థుల కు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నలో ఉద్యోగ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ . విద్యార్థులందరూ తప్పనిసరిగా ఉద్యోగ శిక్షణకు హాజరు కావాలని లేనిచో మార్కులు వేయబడవని హెచ్చ రిం చారు. ఆయా కోర్సు ల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందన్నారు రెండు నెలల పాటు ఈ ఉద్యోగ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో తెలుసుకున్న విషయాలను విద్యార్థులు ఒక ప్రత్యేక నోట్స్ రాసుకోవాలని సూచించారు. ఉద్యోగ శిక్షణలో ఆఫీస్ అసిస్టెంట్ షిప్, ఎలక్ట్రికల్ ట్రైనింగ్, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు ల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే శ్రీనివాసులు, ఎం.ప్రసాద్, జి.వీరు నాయక్, కె.ఎల్.ఎన్.రావు, ఎం. గణేష్, అన్వేష్,సఫి యా, రామకృష్ణ, నజీర్,మహేష్ లుపాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సాయి నాధునికి పాలాభిషేకములు

*మేళ్ళచెర్వు నవంబర్ 6 ప్రభాత వా*

స్థానిక శ్రీ షిరిడి సాయి బాబా ఆలయములో గురువారం కార్తీక మాసోత్స వాలో పాలాభికములు, పల్లకి సేవలు, హారతులు, అనేక అర్చనలు వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండ రామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్స వంలో ఆకాశ దీపోత్స వములు అభిషేకములు,అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ .జరిగాయి. ఈ కార్య క్రమా లలో కార్య నిర్వహణాధికారి శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచా ర్యులు, చెట్లూరి వాసుదేవా చార్యు లు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనా రాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి.

యాదగిరిగుట్ట, నవంబర్ 06,(ప్రభాతవార్త): అఖిల భారత యువజన సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి డాక్టర్ పావని కి మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో 20వేల జనాభాతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వేలాదిగా దర్శనానికి వస్తారు, వారికి ఆరోగ్య సమస్యలు ఏమన్న వస్తె భక్తులతో పాటు స్థానికులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున డాక్టర్ లు



24గంటలు ,వైద్య సేవ చేస్తూ అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం అటెండర్ లేకపోవడం చాలా ఇబ్బందికరమని వెంటనే అటెండర్లు నియమించాలన్నారు. గత ప్రభుత్వం ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చుటకు శంకుస్థాపన జరిగింది కానీ అది కేవలం 6 పడకల ఆసుపత్రిగానే ఉందని వెంటనే 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలన్నారు.స్టాఫ్ నర్స్ కూడా నలుగురికి కేవలం ముగ్గురే ఉన్నారని వెంటనే నియమించాలని కోరారు,కుక్క కరిస్తే వాడే రేబిస్ వాక్సినేషన్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేక భువనగిరికి వెళ్లాల్సి వస్తుందని కావున రేబిస్ వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచాలన్నారు,మండలంలోని అన్ని సబ్ సెంటర్లకు పక్కా బిల్డింగ్ తో పాటు ఫర్నిచర్ ఏర్పాటు చేయాలి.అన్ని రకాల డయాగ్నస్టిక్స్ సేవలు అందుబాటులో ఉంచాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డాక్టర్లు ఇతర వైద్య సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నరసింహ,గోపగాని రాజు, గుండు వెంకటేష్,పేరబోయిన మహేష్,సంఘీ అరవింద్ పాల్గొన్నారు.




## గీత కార్మికులకు 13కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను వెంటనే చెల్లించాలి.



యాదగిరిగుట్ట, నవంబర్ 06,(ప్రభాతవార్త): ఈరోజు గీతా పనివారాల సంఘం యాదగిరిగుట్ట మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ సత్యం కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాకు విచ్చేసినటువంటి గీతా పని వారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవనాధారమైన కులవృత్తులలో కల్లు వృత్తి ప్రాచీనమైనదని ఒక ప్రధానమైన వృత్తిగా కూడా ఉన్నదని ఈ వృత్తిలో పేద వెనుకబడిన వర్గాలకు చెందిన లక్షలాదిమంది నిమగ్నమై తమ జీవితాన్ని కొనసాగిస్తూ ప్రకృతి పానీయమును ప్రజలకు అందిస్తున్నారు. అలాగే ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర్మ భిక్షం గారు గీతాపనివారల సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యలను అధ్యయనం చేసి అనేక పోరాటాలు నిర్వహించి సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులని అన్నారు.రాష్ట్రంలో ప్రమాదవశాత్తు చెట్లపైనుండి పడి మరణించిన, వికలాంగులైన గీత కార్మిక కుటుంబాలకు ఇవ్వాల్సిన 13 కోట్ల రూపాయలు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్సిగేషన్ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని తాత్కాలిక గాయాలైన వారికి రెండు లక్షలకు పెంచాలని,మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధారణ సర్టిఫికెట్ పద్ధతి పునరుద్ధరించాలని, రాష్ట్రములో అన్ని టి ఎఫ్ టి సహకార సంఘాలలో చెట్టు గీసే గీత కార్మికులందరికీ సంపూర్ణ సేఫ్టీ కిట్స్ అందించాలని,గీత వృత్తి అభివృద్ధి సంక్షేమం కోసం సంఘ ప్రతినిధులతో ప్రభుత్వ అధికార స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని, కల్లుగీత సహకార సంఘాలు టిఎఫ్టిలకు శాశ్వత లైసెన్సులు అర్హులైన అందరికీ గుర్తింపు కార్డులు సభ్యులకు ఉచితంగా వృత్తి పరికరాలు బైకులు దుకాణాల ఏర్పాటుకు గ్రామాలలో 100 చదరపు గజముల స్థలం, పట్టణంలో 2000 గజాల చదరపు గజముల స్థలాలను కేటాయించాలని వాటి నిర్మాణానికి తగు ఆర్థిక సహకారం అందించాలని,ప్రతి సొసైటీకి టిఎఫ్టి లకు గ్రామాల పునాదిగా వన పెంపకమునకు 560 జీవో ప్రకారం 5 నుండి 10 ఎకరాలకు పెంచి ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో గీతా పనివారల సంఘం మండల అధ్యక్షులు గుండు వెంకటేష్,మహిళా నాయకురాలు బండి జంగమ్మ, రైతు సంఘం నాయకులు కల్లేపల్లి మహేందర్,బబ్బూరి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య, దూశెట్టి హరిశంకర్ ,గుండ్లపల్లి లింగం,పశ్చిమట్ల నరేష్, గుండ్లపల్లి స్వామి,అనంతుల నరసింహ,గోపగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతా పనివారలకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

మోటకొండూర్, నవంబర్ 06, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీతా పనివారలకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియాను బకాయిలను వెంటనే చెల్లించాలని గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు.ఆయన గురువారం గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల అధ్యక్షులు పల్లె వెంకన్న ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈత వృత్తి రక్షణ వృత్తిదారులకు సంక్షేమ ఆధుని కరణ వన పెంపకానికి 10 ఎకరాల భూమి కేటాయించాలని,బిల్లుల చెల్లింపులో మెడకల్ బోర్డు విధానం రద్దు చేసి గీత కార్మికునికి రక్షణ కల్పించాలని, సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్కిల్స్ డెవలప్ మెంట్ యూనివర్సిటీలో గీత కార్మికులకు ట్రైనింగ్ కోర్సులను ప్రవేశ పెట్టాలని కోరారు. గీతా వృత్తిలో



చనిపోయిన కుటుంబానికి ఎక్స్ గ్రేషియాను 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, తాత్కాలికంగా గాయాలైన బాధితులకు 2 లక్షలకు ఎక్స్ గ్రేషియాను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం మండల నాయకులు గడ్డం అంజయ్య , గాజుల ఎల్లయ్య, సీసా ఇస్తారి, వంగాల మల్లేష్ ,తాళ్లపల్లి వెంకటయ్య ,సూదగాని వెంకన్న, గాధగాని నరసింహులు ,ఎరకల చంద్రయ్య ,పల్లె శీను ,బీస నరస య్య ,బొలగాని జహంగీర్, గడ్డం రమేష్, నలమాస అంజయ్య ,గడ్డం శీను తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో అట్టహాసంగా మొదలైన గురుకుల IIవ, జోనల్ స్థాయి క్రీడలు..

రాజాపేట, నవంబర్ 6, ప్రభాతవార్త : రాజాపేట లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బాలుర విభాగంలో ఈనెల 6వ తేది నుండి 8వ తేది వరకు జరుగుతున్న సందర్భంగా మొదటిరోజు



క్రీడా పోటీలను ప్రారంభించారు. రాజాపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో జరుగుచున్న కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జనగామ డీసీఓ పి.శ్రీనివాస్ రావు, యాదాద్రి భువనగిరి



డీసీఓ పి.సుధాకర్, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. ముఖ్యఅతిథి పి.శ్రీనివాస్ రావు దీప ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటములకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వందేమాతరం జాతీయగీతంను ఆలపించి జాతీయ ఒలింపిక్స్, సొసైటీ జెండాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ ను అద్భుతంగా, వైభవ్ పేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథి పి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ క్రీడల పోటీలను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.యాదాద్రి డీసీఓ పి.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శరీరకంగా,మానసిక అభివృద్ధికి క్రీడలు చాలా కీలకమని, జీవితంలోగెలుపు ఓటములు సహజమని,ఓటమే రేపటి విజయానికి తొలిమెట్టు అని తెలిపుతూ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించుటకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.నిరంతర సాధనతోనే విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని చెప్పి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.విద్యార్థులు




సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు ఇంకా అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పి.డి వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలి

తుర్కపల్లి, నవంబర్ 6 ప్రభాతవా: ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలని గంధ మల్ల గ్రామానికి చెందిన కుకుట్ల మల్లేశం గురువారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇల్లు నిర్మించుకునే క్రమంలో బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత ఫోటో తీసిన తర్వాత డబ్బులు నా అకౌంట్ లో జమ కాలేదని, అందుకు అధికారులు డబ్బులు నా అకౌంట్ లో అయ్యేంతవరకు ఇంటి నిర్మాణ పనులను ఆపవలసిందిగా తెలియజేసినారు.కానీ మెటీరియల్ మిగిలి ఉన్నందున సిమెంట్ గడ్డ కడుతుందని ఆత్రుతతో సజ్జల వరకు గోడలు నిర్మించుకున్నారని ఇట్టి క్రమంలో డబ్బులు ఎకౌంట్లో జమ కాలేదన్న ఆవేదనతో మనోవేదనకు గురై మద్యం సేవించి తొందరపాటుతో తాగిన మత్తులో స్థానిక తాసిల్దారు కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం చేసుకున్నానని అందుకు తప్పిదంగా భావించి తనను క్షమించి ఇందిరమ్మ ఇల్లు బిల్లును మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో దుండగుల బీభత్సం.

యాదగిరిగుట్ట, నవంబర్ 06, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. గురువారం ఉదయం మున్సిపల్ సిబ్బంది కార్యాలయానికి వచ్చి చూడగా దుండగులు గేటు తాళాలు పగులగొట్టి కమిషనర్



ఛాంబర్ లోని ఫర్నీచర్, కంప్యూటర్ ధ్వంసం చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం తడిసి రైతు గుండె మండి పోయింది

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 6 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని కుంచమర్తి గ్రామ రైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అడివేముల క్రాస్ రోడ్ వద్ద సూర్యాపేట–జనగామ హైవేపై గంటసేపు రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి. రైతులు మాట్లాడుతూ !! తేమ శాతం కారణంగా ధాన్యాన్ని తిరస్కరించడం అన్యాయం అని పేర్కొన్నారు. రంగు మారిన, తడిసిన, మొలకెత్తిన ధాన్యం అయినా కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట వజ్రా రైస్ మిల్లులో క్వింటాకు ఐదు కిలోల కోత విధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ అక్కడకు చేరుకొని రైతులతో చర్చించి, మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో



రాస్తారోకోను నిలిపివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఆందోళనలో రైతులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పంది నరసయ్య, మన్నె బలరాములు, దయాకర్ రెడ్డి, విమలమ్మ, తవిటి నరసమ్మ, పద్మ, వినోద, గౌసుద్దీన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ డిమాండ్

**సూర్యాపేట టౌన్, నవంబర్ 06, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని టిపిటిఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె, నరసింహారావు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 3 నుంచి ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ మహర్షి డిగ్రీ కళాశాల వద్ద కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో కలిసి నిరసన కార్యక్రమం గురువారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయనిగత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల అనేక కళాశాలలు మూతపడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను



విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాల నిరక్ష ్యం వల8,500 కోట్ల బకాయి ఉందని, అలాగే ప్రస్తు కాంగ్రెస్ ప్రభుత్వం 250 కోట్ల బకాయిలతోమొత్తం 10,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.. ప్రైవేట్ కళాశాలలు మూతపడకుండా, ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలి. ప్రైవేట్ సిబ్బంది జీవనోపాధి రక్షణ కోసం స్థిరమైన పాలసీ రూపొందించాలి. ప్రైవేట్ ఆధ్యాపకులను ఆదుకునేలా ప్రభుత్వం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ నాయకులు ఉయ్యాల నరసయ్య, మహర్షి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ పల్లె నగేష్, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యాపకులు రాజశేఖర్, పిన్నం రవి, కృష్ణ మూర్తి, నాగలింగం, దేవేందర్, లింగయ్య, మల్లికార్జున్, లక్ష్మణ్, సరేశ్,పి, మల్లికార్జున్,ఎల్, నాగేశ్వరరావు, రోసుబాబు, సాయి కృష్ణ, పాల్గొన్నారు

## బీమా చెక్కు అందజేత

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి స్టేట్ బ్యాంక్ పోలీస్ సాలరీ ప్యాకేజీ ద్వారా ఒక కోటి రూపాయల సాలరీ ప్యాకేజ్ ఎస్బిఐ ఇన్స్యూరెన్స్ చెక్ ను జిల్లా ఎస్పి నరసింహ గురువారం అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 1 కోటి రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుంది అన్నారు. ఈ స్కీం ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.1 కోటి చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుంది అని ఎస్పి అన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని ప్రమాదాలకు దూరంగా



ఉండాలని ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు అనిల్ కుమార్, మోహన్ కుమార్, విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం డిటిఎఫ్ సమరభేరి

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 6 (ప్రభాత వార్త):**

దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పది రోజుల్లో పరిష్కరించకపోతే రెండు దశల ఉద్యమం చేపడతామని ప్రజాస్వామ్య ఉపాధ్యాయుల సంఘం (డీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జాజిరెడ్డిగూడెం మండలంలో జరిగిన సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి కొచర్ల వేణుతో కలిసి ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కనిపించలేదని అన్నారు. పిఆర్సి అమలు లేకపోవడం, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండడం, పెన్షనరీ ప్రయోజనాలు నిలిచిపోవడం, ఆర్థిక బిల్లులు చెల్లించకపోవడం వంటి అంశాలను ఆయన



ప్రస్తావించారు. విద్యాశాఖ పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల విద్యారంగం నిర్వీర్యమవుతోందని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పది రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే డీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో ధర్నా, చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమామాలను రెండు దశలలో చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, పూర్వ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, మడిపెద్ది వెంకన్న, కుంభం ప్రభాకర్, మాధవి పాల్గొన్నారు.

## అర్వపల్లిలో టిబి నిర్ధారణ-అవగాహన శిబిరం

**జాజిరెడ్డిగూడెం నవంబర్06 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏసిఎఫ్ (ఆక్టివ్ కేస్ ఫైండింగ్) టిబి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా నగేష్ మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే చికిత్స ప్రారంభిస్తే అది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. 2025 నాటికి క్షయ రహిత భారతం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు టిబి లేదా మధుమేహ లక్షణాలు గమనించినపుడు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి పీహెచ్‌సీ వద్ద పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్వైజర్ లలిత, టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్లు జ్యోతి, స్వరూప, అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు టోకెన్లు పంపిణీ చేసిన ఏ ఈ ఓ జానయ్య.

.నూతనకల్.. నవంబర్ 06 ప్రభాతవార్త..మండల కేంద్రంలోని ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నూతనకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య గురువారం పరిశీలించారు..అనంతరం 17 శాతం తేమ కలిగిన ధాన్యం గల రైతులకు కాంటాలు వేయుటకు టోకెన్లను మంజూరు చేశారు. వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన, తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి తదుపరి తూర్పార పట్టి తొందరగా తేమశాతం వచ్చే విధంగా చూసుకోవాలని, వర్షాలకు ధాన్యం తలవకుండా ఎప్పటికప్పుడు టార్పాలిన్ పట్టాలను కప్పి భద్రపరుచుకోవాలని, అన్ని విధాలుగా ధాన్యాన్ని రక్షి ంచే ఏర్పాట్లు చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. సెంటర్ బద్దం జ్యోతి, ఎఫ్.పి.సి సీఈవో శైలజ, ఇమ్మారెడ్డి రేణుక, మానస, రైతులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించిన తాసిల్దార్

**తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త**



సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు తిరుమలగిరి మండల తాసిల్దార్ వి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నాడు తిరిమలగిరి మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ తిరుమలగిరి, ఎంపీపీ ఎస్ తిరుమలగిరి, జెడ్ పి హెచ్ ఎస్ తొండ, ఎంపీపీ ఎస్ తొండ, కేజీ బీవీ తిరుమలగిరి, మోడల్ స్కూల్ ఆనంతారం మరియు ఎంపీపీ ఎస్ ఆనంతారం స్కూల్స్ నందు మధ్యాన్న భోజన పథకంలో సప్లయ్ చేయబడుతున్న సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు అనంతరం ఆ నివేదికను జిల్లా కలెక్టర్కు పంపించారు ఆయన వెంట మండల విద్యాధికారి ఐ శాంతయ్య ఆర్ ఐ జార్జిరెడ్డి ఆయా పాఠశాలల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ గోడ పత్రిక ఆవిష్కరణ

**తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త**



ఈనెల నవంబర్ 26 న ఢిల్లీలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ హక్కుల సాధన సభ ఏర్పాటు చేయనైనదని మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబు అన్నారు గురువారం నాడు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా చలో ఢిల్లీ గోడ పత్రిక ఆవిష్కరించి మాట్లాడుతూ శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పున సమీక్షి ంచాలి అని అన్నారు. మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు చట్టం తీసుకురావాలని అన్నారు పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి అన్నారు దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తిరుమలగిరి మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల జానీ, నాగారం మండల అధ్యక్షుడు జాన్ వెస్లీ, తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, గుండెపురి గ్రామ అధ్యక్షులు బలిక నాగేష్, మద్దెల ప్రభుదాస్, బూరుగుల ప్రభాకర్, చిలుకూరి చిరంజీవి, దాసరి ప్రకాష్, జాన్ నరసయ్య, గోపాసి రమేష్, చింతపల్లి సతీష్, గంట ఉదయ్, వేల్పుల వెంకన్న, బందెల శేఖర్, ప్రశాంత్, చింటూ, పెరుమండ్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## తేమశాతం వచ్చే విధంగా రైతులు చూడాలి

**నూతనకల్..నవంబర్ 06 ప్రభాతవార్త.**

.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసిన రైతులు చేయమ శాతం వచ్చే విధంగా జాగ్రత్తలు వహించాలని తాహసిల్దార్ శ్రీనివాసరావు కోరారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తేమ శాతాన్ని పరిశీలించి మాట్లాడుతూ నిర్వాహకులు ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల హాజరు విద్యా బోధనపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు డి ఎం జి మల్లేష్ ఎఫ్ పి సి సీఈవో శైలజ వివోఏ సరిత రైతులు తదితరులున్నారు.

# న్యూయార్క్ పట్టణంలో డెమొక్రటిక్ సోషలిస్ట్ అభ్యర్థిగా జోహ్రాన్ మమ్దాని అఖండ విజయంపై హర్షం



తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త

ప్రపంచ పెద్దన్నగా పేరుపొందిన అమెరికాలో పెట్టుబడిదారీ సామ్రాజ్య వాదానికి తిరుగు లేదని పెట్టుబడిదారీ విధానమే అంతిమ గమ్యం అని వీర్రవీగే ట్రంప్ లాంటి సామ్యవాద వ్యతిరేకులకు జోహ్రాన్ మమ్దాని గెలుపు గొడ్డలి పెట్టు గా మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం సీనియర్ నాయకులు బుర్గుల ప్రభాకర్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం,ఎంసీపీఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వామపక్షాల ఆధ్వర్యంలో అమెరికా న్యూయార్క్ పట్టణంలో డెమొక్రటిక్ సోషలిస్ట్ అభ్యర్థిగా జోహ్రాన్ మమ్దాని అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా విజయోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని మమ్దాని గెలుపుకు సంఘీభావం తెలియజేశారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందనే సామ్రాజ్యవాదు లకు సమాధానంగా మార్క్సిజం లెని నిజమే ప్రపంచ మానవాళికి మార్గదర్శకం అని మమ్దాని గెలుపు ద్వారా రుజువైందని వారు తెలిపారు. అలాగే ప్రపంచంలో పెట్టుబడిదారీ వర్గం ఆర్థిక సంక్షోభంలో పడిన నేపథ్యంలో సామ్యవాదం మార్క్సిజం లెనినిజం కమ్యూనిజం భావవ్యాప్తి ప్రపంచానికి ఒక దిక్సూచిగా మారిందని అన్నారు. నేడు నేపాల్ లో కూడా ఎనిమిది కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ఏర్పడి రేపు జరగబోయేటువంటి నేపాల్ ఎన్నికల సమరంలో ఐక్యంగా సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడిదారి వర్గాన్ని ఓడించేందుకు ముందుకు సాగుతున్న విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలని తెలిపారు. అంతేకాదు మన దేశంలో గత మూడు విడతలుగా జోహార్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అఖండ విజయం సాధించిన తీరు కూడా భారత దేశంలో మరో జన్ జెడ్ ఉద్యమం ప్రారంభ సూచనగా ఆయన అభివర్ణించారు. కాబట్టి భారత ప్రజలందరూ ప్రజాస్వామికవాదులు వామపక్ష కమ్యూనిస్టు కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతో ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని ఎర్రజెండా లక్ష్యాన్ని అమరవీరుల ఆశయాల సాధనలో ముందుకు సాగాలని ఆ దిశగా ఈ దేశాన్ని నడిపించడంలో యువతీ యువకులు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు డివిజన్ నాయకులు నలుగురు రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య పూర్వ కమ్యూనిస్టు నాయకులు సామాజిక ఉద్యమకారులు కొత్తగట్టు మల్లయ్య, చేను శ్రీనివాస్ , కమ్యూనిస్టు అభిమానులు కందుకూరి ప్రవీణ్ , బీసీ సంఘం నాయకులు తన్నీరు రాంప్రభూ, ఎమ్మార్పీఎస్ మాల మహానాడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమదేవరపల్లి లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లిలో కీర్తి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి సంపత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకంధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎ రాజు వివో అధ్యక్షురాలు మోనిక సభ్యులు భాగ్యలక్ష్మి ఉమ మమత వసంత ఎలిష హమాలీలు రైతులు మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన డి ఆర్ ఓ విజయలక్ష్మి

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 6

రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్ ఓ విద్యా రాణి, డి సి ఓ అపర్ణ,స్పోర్ట్స్ ఆఫీసర్ రుక్మిని మల్లి జోనల్ ఆఫీసర్ అలివేలు పాల్గొన్నారు. మల్లి జోనల్ ఆఫీసర్ అలివేలుముఖ్య బృందం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అబ్బురపరిచాయి. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను హ్యాండ్ బాల్ పోటీలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారుపాల్గొన్నారు.

# ఆర్టిసి ఎండి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన ఆర్టిసి ఎస్సీ, ఎస్టీ నాయకులు

నవంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య ని హైదరాబాదులోని వారి కార్యాలయంలో టి జి ఎస్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బట్టు రాజయ్య నాయక్, వెల్పురి బాబు, గద్దం తిరుపతి , తాళ్ల కొమురయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి ఎప్పుడు వచ్చినా తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే వెంటనే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది అని ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తెలియజేశారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఈనెల11న బస్సు భవన్ లో టిజిఎస్ ఆర్టిసి యాజమాన్యంతో జరిగే సమీక్షా సమావేశంలో ఆర్టీసీ లో ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతుంది అని వివరించడం జరిగింది. కమిషన్ చైర్మన్ కి ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ నాయకులు పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకొని రాజయ్య నాయక్ ( ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ) మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం

పరకాల నవంబర్ 6 (ప్రభాత వార్త)

దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉందని బిసి సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అన్నారు. బిసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ...బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర ప్రభుత్వం బీసీలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో, రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్లు కేటాయించాలని, ఓట్లు బీసీలవైతే రాజ్యాధికారం అగ్ర వర్ణాలకు అవుతుందన్నారు. బీసీ జనాభా గత పది సంవత్సరాల్లో గణనీయంగా పెరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాదని, రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు 60 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎలా ఉద్యమించామో అలాగే రిజర్వేషన్లు సాధించుకునేందుకు అంతకంటే ఎక్కువ చైతన్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు ఏ పార్టీ జెండా పట్టుకున్నా బీసీలమంతా ఒక్కటేనని, అన్ని రంగాల్లో బీసీ జనాభా ఎంత ఉందో అంత శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు ఉద్యమిస్తామన్నారు రమేష్, గుడికందుల సాంబయ్య, దూలం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



# ఐకెపి కేంద్రాల ప్రారంభించిన వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 6

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా..ఈ రోజు రాయపర్తి మండలం జగన్నాథ్ పల్లి,,బాలు నాయక్ తండా, వెంకటేశ్వర పల్లి,సన్నూర్ మురిపిరాల ఎండుకే కిష్టాపురం పోతిరెడ్డిపల్లి కాట్రపల్లి వాంకుడోత్ తండా గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినా..వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి గారుఈ సందర్భంగా సరికొండ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ..నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో..ఏపీఎం రవీందర్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు,రైతులు,రైతు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సరస్వతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకంధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు ప్రసన్న సభ్యులు తోకల లక్ష్మి అరుణ కల్పన రాధిక హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవునూర్ లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మసాగర్ నవంబర్ 6 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామం మణికంఠ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సిసి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మహిళలకు పలు సూచనలు చేశారు. రైతులకు పాడి క్లీనర్స్ మాయిశ్చర్ మీటర్ వెయింగ్ మిషన్ గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని రైతుల నుండి ధాన్యాన్ని సేకరించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులు ధాన్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తేమ 17 శాతం లోపు ఉండేలా చూడాలన్నారు. అప్పుడే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకంధాన్యానికి క్వింటాకు 2389 రూపాయలు 500 బోనస్ తో కలిపి ఇస్తుందని సాధారణ రకానికి 2369 రూపాయలు చెల్లిస్తుందని రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివోఏ అనిత వివో అధ్యక్షురాలు పద్మ సభ్యులు సంధ్య అనిత అనూష రేష్మ అజీర హమాలీలు రైతులు మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కై మౌనదీక్ష

**తిరుమలగిరి నవంబర్ 6 ప్రభాతవార్త**

విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో 9 వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో జ్యోతిబాపూలే విగ్రహానికి,డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నల్ల రిబ్బన్లు మూతికి కట్టుకొని మౌనదీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు, చేను శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, వంగరి బ్రహ్మం, కందుకూరి ప్రవీణ్,



చింతకింది సోమనారాయణ, చిరంజీవి, గంటా లక్ష్మణ్, గంటా సందీప్, గంటా యాకూబ్, బూర్గుల ప్రభాకర్, పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, అలకుంట్ల బాలకృష్ణ, పయ్యావుల వెంకన్న యాదవ్, నలుగురి రమేష్, సోమరాజు, లోడే సాయి గౌడ్, బైరబోయిన వెంకటేశ్వర్లు, పులిమామిడి బిక్షం, పులిమాటి వెంకన్న, గూడూరు వెంకన్న, మహేష్,దుస్సా రామ్మూర్తి, ముద్దంగుల యాదగిరి, బైరబోయిన వెంకటేశ్వర్లు, చింతకాయల సుధాకర్, శీలం ఉపేందర్ గౌడ్,రూపాని వెంకన్న, లకావత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన ఎంపీడీవో సునీత

**నూతనకల్.. నవంబర్06 ప్రభాతవార్త.**



. మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో సునీత గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తిచేయాలని ఎంపీపీ ఎస్ స్కూల్లో మధ్యాహ్నం భోజనం సంబంధించిన స్టోర్ రూములను పరిశీలించి అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు గ్రామంలోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధించిన అధికారికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

**జాజిరెడ్డిగూడెం నవంబర్06 (ప్రభాత వార్త)**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా బోరబండ డివిజన్ 358, 359 బూత్‌లలో తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేలు ఆదేశానుసారం, జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, నవంబర్ 11న జరగనున్న ఉపఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరబోయిన సైదులు ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందూర్తి వెంకటరెడ్డి, జిల్లా యువ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, బోరబండ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు జాతీయ సమైక్య భావాన్ని పెంచుతాయి

**తుంగతుర్తి . నవంబర్ 6.(ప్రభాత వార్త)**



జాతీయ సమైక్యతాభావాన్ని పెంచుతాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో మూడు రోజులపాటు జరుగనున్న 11 వ జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను గురువారంప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల జోనల్ అధికారిని అరుణకుమారి జ్యోతి వెలిగించి,జాతీయ పతకాన్ని ఆవిష్కరించి క్రీడల జ్యోతిని వెలిగించి, గాలిలోకి బెలూన్లను వదిలారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గెలువరని.. ఓటమిని గెలుపుగా స్వీకరించి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.గురుకులాల ఖ్యాతిని ప్రపంచానికి చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల డిసిఓ జె. శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తహసిల్దార్ దయానందం, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్,ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**నూతనకల్.. నవంబర్ 06 ప్రభాతవార్త..**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి ఎకరాకు 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి సైదులు నారాయణ ఏడుకొండలు వీరన్న అవిలయ్య చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు

## జాజిరెడ్డిగూడెం కొత్త ఎంపీడీఓగా కుమారి పల్లపు ఝాన్సీ బాధ్యతలు స్వీకారం

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 6 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండల నూతన ఎంపీడీఓగా (గ్రూప్-1 సర్వీస్)కు చెందిన కుమారి పల్లపు ఝాన్సీ బుధవారం ఎంపీపీ కార్యాలయంలో విధుల్లో చేరారు.ఇప్పటి వరకు ఇంచార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన టీ. గోపి (ఎంపీవో) వద్ద నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, ఏపీవో ఉపేందర్, ఇ.సి. మహేష్, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, సాయి ప్రదీప్, సి.ఓ. సుధీర్, సంతోష్, నవీన్, టి.ఏ. నాగమణి పాల్గొన్నారు. అలాగే ఆఫీస్ సబార్డినేట్స్ రాములు, ఉప్పలమ్మ, పుష్ప తదితరులు నూతన ఎంపీడీఓకు సాదర స్వాగతం పలికారు.

## అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని కొట్టారు అనడంలో వాస్తవం లేదు

**సూర్యాపేట టౌన్, నవంబర్ 06, ప్రభాతవార్త:**



వీఎం స్కూల్లో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న మహేశ్ అయ్యప్ప మాలను ధరించి రావడంతో స్కూలు ప్రిన్సిపాల్ మందలించిందనే కారణంతో ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అయ్యప్ప మాలదారుల స్వాములతో కలిసి ఏవీఎం స్కూల్ విద్యార్థి, జిల్లా కేంద్రంలోని స్కూల్ వద్ద గురువారం నిరసన చేపట్టారు. ప్రిన్సిపాల్ వివరణ, ఆనంద్ విద్యా మందిర్ లో అయ్యప్ప మాల ధరించిన ఏ విద్యార్థిని కూడా ఇబ్బందులకు గురి చేయలేదని ఏవీఎం స్కూల్ ప్రిన్సిపాల్ ఫాతిమా మీడియా సమావేశంలో తెలిపారు. పాఠశాలలో అన్ని మతాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారనిక్రమశిక్షణపరంగా మాత్రమే మందలించానని,ప్రతి సంవత్సరం పిల్లలు మాలధారణ వేసుకుని పాఠశాలకు హాజరవుతున్నారని ఇతనితో పాటు నలుగురు మాలధారణ లోనే ఉన్నారని చెప్పారు. విద్యార్థులేవరిని ఉద్దేశపూర్వకంగా దండించలేదనిగత 60 ఏళ్ళుగా ఆనంద్ విద్యా మందిర్ ను పేదలకు మంచి విద్యనందిస్తూ, వారి భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

## పిల్లల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణ

**సూర్యాపేట టౌన్, నవంబర్ 06, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని పోలీస్ సర్కిల్ ఆఫీస్ కార్యాలయంలో సిఐ వెంకటయ్య ద్వారా పిల్లల సంరక్షణ బాల్యా వివాహాలు, చట్టబద్ధమైన దత్తత, పిల్లలపై లైంగిక వేధింపులు అంశాల సంబంధించిన అవగాహన పోస్టర్స్ నుఆవిష్కరించడం జరిగింది. పిల్లల సంరక్షణ విషయంలో అందరూ బాధ్యతగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ యస్.ఐ సుభాష్ ,డీసీపీయు ప్రొటెషన్స్ ఆఫీసర్స్ నాగరాజు, మీరా పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహునికి భక్తి స్మారకంగా సింహ వాహనం అందజేత

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 6 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పర్సాయపల్లి గ్రామానికి చెందిన కొప్పు నరసయ్య భక్తి భావంతో రెండు లక్షల రూపాయల విలువ చేసే సింహ వాహనాన్ని సమర్పించారు.దేవాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన సింహ వాహనాన్ని దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డికు అందజేశాడు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల అంకితభావం దేవాలయ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు, పవన్, భక్తులు వీరారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.భక్తులు కొప్పు నరసయ్యను సన్మానించి, ఆయన చూపిన భక్తి స్ఫూర్తిని అభినందించారు.



## మంచి ఆలోచనలకు పునాది వేయాలి

## ఉన్నత స్థాయికి ఎదగాలి




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల గ్రామ శివారులో గల తెలంగాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల లో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత లక్ష్యాలు, విజయాలు సాధించడం, సైబర్ మోసాలు, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూల మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంచి ఆలోచనలకు ఆదిలోనే పునాది వేయాలని, వ్యక్తిగత క్రమశిక్షణ, వ్యక్తిగత సాధన ఉండాలి అన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి, నిరంతర సాధన చేయాలని, విజయం సాధించిన వారి వ్యక్తిగత జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధమని డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి ఎస్పి, సిబిఐ, సిఐడి దర్యాప్తు సంస్థల పేర్లు చెబుతూ మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మవద్దు అన్నారు. అలాగే డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని యువత వీటి బారిన పడి మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు ఈ డ్రగ్స్ కు దూరంగా ఉండి మంచి అలవాటు మంచి స్నేహితులను కలిగి ఉండాలని సూచించారు. పోలీసు కళాబృందం వారు సామాజిక అంశాల గురించి సామాజిక రుగ్మతల గురించి సామాజిక భద్రత గురించి పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సూర్యాపేట రూరల్ ఎస్సై వెంకట్రాములు, షి టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు కళాబృందం, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంళ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

బీబీనగర్, నవంబర్ 6 ప్రభాతవార్త



వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని జమీలా పేట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎన్ని ఇండ్లు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో పూర్తి అయిన వెంటనే డబ్బులు జమ అవుతాయని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు.

## గొర్రెలు,మేకలకు ప్రభుత్వం ఉచిత నట్టల మందు పంపిణీ చేయాలి



బీబీనగర్ అక్టోబర్ 6 ప్రభాతవార్త:

గొర్రెలు,మేకలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నట్టల మందులు పంపిణీ చేయాలని జిఎంపిఎస్ అధ్యక్షులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. మండలంలోని జమీలాపేట గ్రామంలో గురువారం గొర్రెల కాపరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వలేదన్నారు. జీవాలకు కనీస వైద్యం అందటం లేదని, తప్పని పరిస్థితిలో గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు సొంత డబ్బులు వెచ్చించి, ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసి వాడుతున్నారని అన్నారు. గొర్రెల కాపరుల్లో ఎక్కువ శాతం నేటికీ నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల వీరి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని మెడికల్ మెడికల్ షాపుల యజమానులు నకిలీ నాసిరకం మందులు కట్టబెడుతున్నారని అన్నారు. ఫలితంగా నట్టల నివారణ జరగటం లేదని, క్రమంగా జీవాల్లో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని అన్నారు. గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారని అన్నారు. మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచి రేట్లు కాంట్రాక్టు ఫైనల్ చేసినప్పటికీ, నట్టల మందులు మాత్రంపంపిణీ చేయడం లేదన్నారు. ఇటీవల కేవలం 30శాతం గొర్రెలకు బ్లూటంగ్ వాక్సిన్ చేశారని, నట్టల నివారణ మందులు ఇవ్వకుండా వరుస వ్యాక్సినేషన్ చేయటం వల్ల మందులు సరిగ్గా పని చేయక జీవాలు బలహీనపడి చనిపోయి గొర్రెల కాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. నట్టల నివారణ మందు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేస్తే ఉపయోగముంటుందని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెడుతున్నట్లు కనపడుతుంది అన్నారు. ప్రభుత్వ సొమ్ము కూడా వృధా అవుతున్నందున నట్టల మందుల డోసు ధరను కనీసం రూ.5/ లకు పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల మందులకు సరిపడా బడ్జెట్ ను పెంచాలని, నాణ్యమైన మందులను మాత్రమే కొనుగోలు చేయాలని, వెంటనే రాష్ట్ర వ్యాప్తంగాఉచితంగా నట్టల మందును త్రాగించాలని, కొత్త డ్రగ్స్ ను ప్రవేశపెట్టాలని, నట్టల మందును సంవత్సరానికి 4 సార్లు డ్రగ్స్ మార్చి ఇవ్వాలని, నట్టల నివారణ కార్యక్రమానికి మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవాలకు ఏకకాలంలో నట్టల మందు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ, గొర్రెల కాపరులు బీనాల రామయ్య, మల్లేష్, సురేష్, అయిలయ్య, శ్రీశైలం, కేతమ్మ, సుగుణ పాల్గొన్నారు.

## చర్లపల్లి, జి.చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

క్రమ సంఖ్యతో పని లేకుండా 17తేమ వచ్చిన కుప్పలను కొనుగోలు చేయాలిలారీల కొరత లేకుండా చూడాలి పౌరసరఫరాల డిఎం గోపికృష్ణకు ఆదేశం

నల్గొండ రూరల్ నవంబర్ 06, ప్రభాతవార్త



:వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో 17 తేమ వచ్చే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఇందుకుగాను అవసరమైన లారీలు, హమాలీలు, కాంటాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ మండలం, జి.చెన్నారం, చర్లపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని పర్యవేక్షి ంచారు. ముందుగా జి. చెన్నారం వెళ్లిన జిల్లా కలెక్టర్ అక్కడ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దాన్యం, తేమ శాతం అన్ని వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు ఎక్కువ లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీరియల్ నంబర్ తో సంబంధం లేకుండా సరైన తేమ వచ్చిన అన్ని కుప్పలను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. కొనుగోలు చేసి సంచులలో నింపిన ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని, ఒకవేళ వర్షం వస్తే తడవకుండా చూడాలని ఆదేశించారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్స్, వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్ ను, దాన్యం వచ్చిన రిజిస్టర్లను పరిశీలించారు. లారీల సమస్య, ఇతర ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం కలెక్టర్ చర్లపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖీ మాట్లాడడమే కాకుండా, సరైన తేమ రావాలంటే ధాన్యాన్ని రాశులుగా పోయకుండా విప్పదీసి ఆరబెట్టాలని చెప్పారు. ఈ కేంద్రంలో తేమశాతం 17 ఉన్న రైతుల ధాన్యం కుప్పలు ఎక్కువగా ఉన్నందున, తక్షణమే ఈరోజే 10 లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు పంపించేలా చూడాలని పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ ను ఆదేశించారు. ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సరైన తేమ, నాణ్యతా ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఎస్ఓ వెంకటేష్ , పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ, తహసిల్దార్ పరశురామ్ తదితరులున్నారు.

# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

:జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సైబర్ జాగరుకత దివాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు.

. ..నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 6





నల్గొండ పట్టణం కేంద్రంలోని దీప్తి నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజు దేశ వ్యాప్తంగా అనేక మంది సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసాలకు గురవుతున్నారని, వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్గిఉండమే ఉత్తమ మార్గం ..ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా సులభంగా మోసపోయేది సైబర్ నేరగాళ్ల ద్వారానే అని అన్నారు. కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని ,సైబర్ నేరగాళ్ల ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల విద్యార్థినులకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన తిరిగి నీలినీలి ((((( లో ఫార్వర్డ్ చేస్తున్నారు, ఈ ((( ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు గమనించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి వి ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ ఎస్పీ సిఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ విష్ణు,మరియు కళాశాల విద్యార్థినులు తదితరులున్నారు.